THE ANDHRA PATRIKA - MADRAS

ఆంధ్రపత్రిక

6 పేజీలు వెల 1 అణా.

Regd. No. M 1118 | సంపుటం 40 | సంచిక 226 | FOUNDER DESODHARAKA K NAGESWARA RAO | మంగళవారము 17-11-1953

ఆంధ్రవిశ్వవిద్యాలయం: బి. ఏ., బి. యస్‌సి ఆనర్సు పరీక్షల ఫలితాలు
—4 వ పేజీ

హైదరాబాద్‌నువిభజించి వెంటనే విశాలాంధ్ర స్థాపించాలి స్థాయిసంఘ తీర్మానాలు
—3 వ పేజీ

విజయవాడ-గుంటూరు తీర్థానానికే ఎక్కువమంది బలపరుస్తారు

హిట్లర్ కొడుకుట!

గ్రాజ్, నవంబరు 15 ఇక్కడి శైదులోగల ఒక యువకుడు తాను ఆడాల్ఫ్ హిట్లర్ కొడుకునని చెప్పుకొంటున్నాడు

తాను హిట్లరుకూ లాట్వియా రాకుమారి సైంస్ వైడబ్కాకూ సంతానమని, తన అసలుపేరు ఆర్థర్ వైడెబ్కా అనీ తాను 30 ఏండ్ల క్రితం ఎస్తోనియాలోని రేవళ్ (ఇప్పుడు తల్లిన్) లో పుట్టాడనీ ఆతడు పోలీసులకు చెప్పాడు

హిట్లర్ 'నాపిన విడ్డ' వకడ అంటూ ఆతడు ఒక బాధాదిదరంగ అట్టడుగితిం ముక్కమీద కూడా పోలీసువారికి అందకేశాడు ఆ వ్రాత వర్తక్రమదోషాల పుట్టి అందులో హిట్లర్ తన కొడుకుకి రష్యా వినా ఇతర మిత్రరాజ్య సైనికులవల్ల గొంపద్రవత్తుడ చావవలసిందని వలపో ఇద్దాడుని

ఈ యువకుడు ఇప్పుడు తోపెవ గ్రాన్ అనే పేరుతో వెయిటాలు తనానికి 3½ సంవత్సరాలు శిక్ష పొందాడు.

వ్యవసాయమంత్రి గౌతు లచ్చన్నగారి ఆశాభావం: అన్ని పార్టీలకు వోటింగు స్వేచ్ఛ అవసరమని ఉద్ఘాటన

"హైద్రాబాదులో రాజధాని ప్రసక్తి అప్రస్తుతం"

శ్రీ గౌతు లచ్చన్నగారు

[స్వకీయ విలేఖరి]

విజయవాడ, నవంబరు 16, కర్నూలులో జరుగనున్న ఆంధ్రశాసన సభ తొలిసమావేశంలో రాజధాని సమస్య పరిశీలనకు వచ్చినప్పుడు విజయవాడ గుంటూరు ప్రాంతంలో ఆంధ్రరాజధాని నెలకొల్పాలనే తీర్మానానికే శాసన సభ్యులలో ఎక్కువమంది వోటుచేయగలరని ఆశిస్తున్నానని ఆంధ్ర వ్యవసాయమంత్రి గౌతు లచ్చన్నగారు నిన్నరాత్రి ఇక్కడ పత్రికావిలేఖరులతో అన్నారు

శ్రీశాసనసంగంనుంచి మంత్రి లచ్చన్నగారు ఇక్కడికివచ్చారు.

రాజధానిసమస్యగురించి ఆయన ఇలా అన్నారు:

"శాశ్వతిక రాజధాని కర్నూలులో ఏర్పాటుచేయబడింది కనుక విజయవాడ-గుంటూరు ప్రాంతంలో శాశ్వతరాజధాని నెలకొల్పే సమస్యను పరిశీలించి ఇప్పుడు నిర్ణయించాలి విశాలాంధ్ర ఇంకా యేర్పడలసివున్నది కనుక శాశ్వత రాజధాని హైద్రాబాదులో నెలకొల్పే సమస్య ఇప్పుడు ఉత్పన్నం కాదు

"రాజధాని సమస్య గురించి చర్చకు ప్రభుత్వం శాసనసభ తొలి సమావేశంలో ఒకరోజు కేటాయించి నప్పుడు ఇంతవరకు ఒక్క మంత్రి వర్గ సమావేశాలకూ హాజరుకాలేదుకనుక నేను ఈ విషయమై ఏమీ చెప్పలేను ఈ సమస్య విషయంలో మా పార్టీ నిర్ణయానికి నేను కట్టుబడి వుంటాను. రాజధాని సమస్య మీద స్వేచ్ఛగా వోటుచేసే వీలు అన్ని పార్టీల శాసన-భ్యులకు వుండాలి"

నిన్నరాత్రి మంత్రి లచ్చన్నగారు ఇక్కడికి వచ్చారు కరేకరు పర్సనల్ అసిస్టెంట్ శ్రీ కె పాంబతిరావుగారు గొందరు కృషికార్ లోక్‌పార్టీ నాయకులు ఆయనకు స్వాగతమిచ్చారు

ఈనేత పుదయం వ్యవసాయశాఖ మంత్రి లచ్చన్నగారు ఇక్కడి నుంచి నిడుబ్రోలు వెళ్ళారు అక్కడి నుంచి నేటిరాత్రి కర్నూలు వస్తారు.

కర్నూలులో శాసనసభ్యుల వసతిగృహ సౌకర్యాలు

ఉప ముఖ్యమంత్రి సంజీవరెడ్డిగారి తనిఖీ

(ఆంధ్రపత్రిక విశేషరి)

కర్నూలు, నవంబరు 16 ఈపట్టణంలో ఆంధ్ర శాసనసభ్యుల వసతిగృహంలో జరిగిన మరమ్మతులను, ఏర్పాటుల ఉపముఖ్యమంత్రి సంజీవరెడ్డిగారు నేటి ఉదయం తనిఖీచేసి సంతృప్తి వెల్లడించారు

ఆవసతిగృహ భవనానికి ఉపముఖ్యమంత్రి నేటిపుదయం వెళ్లగా శాసనసభ్యులకు కార్యదర్శి శ్రీ జి వి చౌదరి పబ్లిక్ పర్యవేక్షకులు చీఫ్ యింజనీరు శ్రీ కె ఎం ఫెడరిక్ ప్రభృతులు స్వాగతమిచ్చి అక్కడి గదులన్నీ ఆయనకు చూపించి, ఆ భవనానికి జరిగిన మరమ్మతులు, సౌకర్యాభివృద్ధి కార్యక్రమాలు వివరించారు. మొత్తం పందుమంది శాసన సభ్యులుండడానికి వీలుగా ఒక్కొక్క గదిని రెండు భాగాలు చేశారు కనుక వసతిగృహ భవనంలో పందమంది శాసనసభ్యులు మాత్రమే వుండడానికి వీలున్నది. 34 మంది శాసనసభ్యులకు వేరాలలో వసతి ఏర్పాటుచేశారు. మొత్తం 18 వేరాలున్నాయి. వాటిలో ఒకటి అక్కడికి వచ్చేవారికి మర్యాదచేసే స్వాగతి మచ్చే కార్యాలయంగా మార్చబడుతుంది ఉపముఖ్యమంత్రి మూడవ వసరించి ఒక్కొక్క వేరాను ఒక్కొక్క మేజాబల్ల ఏర్పాటుచేసే ఏర్పాటు జరిగింది వేరాలలో వుండే శాసనసభ్యులు వినియోగించ వస్తువులు దాచుకొనడానికి వీలుగా ఒక్కొక్క వేరా కొక్కొక్క బీరువా ఏర్పాటు చేయబడుతుంది. ఈ విధంగా యిద్దరేసి సభ్యులుండడానికి ఏర్పాటుచేయబడిన గదులతో పాటు ఆ వసతిగృహ భవనంలో ఆరుగురు సభ్యులుండడానికి ఉపయోగపడే పెద్దగదులు రెండున్నాయి. శాసనసభ్యులకు ఒక్కగది ప్రత్యేకించబడుతుంది. వలలై న్నాళాలగదులు, చాలినన్ని కక్కసులుకూడా ఏర్పాటు చేయబడినవి

శాసనసభా సమావేశం జరిగేరోజులలో శాసనసభ్యులను మాత్రమే వసతిగృహంలో వుండనిస్తారు వారికొరకు వచ్చే అతిథులు వేరయేర్పాటు చేసుకొనవలసి వుంటుంది. శాసనసభ్యులకు కలిపించబడే సౌకర్యాలే వారి మెంటు సభ్యులకుకూడా ఏర్పాటు చేయబడుతవి శాసనసభా సమావేశం జరిగిన మూడురోజుల తరువాతి, సమావేశానికి ముందు మూడురోజులు, శాసనసభా సమావేశం జరగనిరోజులలో ఇక్కడికివచ్చే ఉద్యోగులు, ఇతర అతిథులకు ఈ వసతిగృహంలో నివాస సౌకర్య మేర్పాటుచేస్తారు

ఈ వసతిగృహాన్ని ఆంధ్రప్రభుత్వ శాసనసభాశాఖ నేటినుంచి స్వాధీనం చేసుకొన్నది

ఈ నెల 28 వ తేదీలోగా యీ శాసనసభా వసతిగృహం అనారిగలో మూడుమాసాల ఫలహారాలు యేర్పాటు చేయబడగలదు.

చైనా భారత-దేశాల ప్రగతిలో పోలిక

భారతరాయబారి రాఘవన్ ప్రసంగం

కలకత్తా, నవంబరు 15 భారతదేశం పాటించిన ఘనకార్యాలు చైనా పాటించిన పాటితో పోలికకు నిలిచేవిగానే వున్నాయని చైనాలో భారత రాయబారిగా వుంటున్న ఎస్ రాఘవన్ అన్నారు

రాఘవన్ భారత ప్రభుత్వంతో మామూలు సంప్రతింపుల నిమిత్తం స్వదేశం వస్తూ ఇవ్వాళే ఇక్కడికి వచ్చారు

నవచైనాలో ముఖ్యంగా శాసనచేయబడే దేశ నిర్మాణం విషయంలో ప్రజాసేవ ప్రబలోత్సాహమనీ, ఆదేశ ప్రభుత్వం ప్రజల నిర్వహణం మీద ఆధారపడి వున్నదనీ ఆయన అన్నారు.

ఉభయ దేశాల సంబంధ కాంధవ్యాల గురించి మాట్లాడుతూ, రెండు దేశాల మధ్య సమస్యలు కేవలమూ లేవనీ, ఒకరి స్నేహానికి ఇంకొకరు విలువ ఇచ్చుకొంటున్నారనీ, బాగు బాగు, అనుసరించే ఆదర్శాల ప్రవక్తి లేకుండా రెండు దేశాలూ సన్నిహిత మిత్రులు కాగలవనీ ఆయన అన్నారు

శ్రీశాసనసంగంనుంచి మంత్రి లచ్చన్నగారు ఇక్కడికివచ్చారు.

రాజధానిసమస్యగురించి ఆయన ఇలా అన్నారు:

"శాశ్వతిక రాజధాని కర్నూలులో ఏర్పాటుచేయబడింది కనుక విజయవాడ-గుంటూరు ప్రాంతంలో శాశ్వతరాజధాని నెలకొల్పే సమస్యను పరిశీలించి ఇప్పుడు నిర్ణయించాలి విశాలాంధ్ర ఇంకా యేర్పడలసివున్నది కనుక శాశ్వత రాజధాని హైద్రాబాదులో నెలకొల్పే సమస్య ఇప్పుడు ఉత్పన్నం కాదు

"రాజధాని సమస్య గురించి చర్చకు ప్రభుత్వం శాసనసభి తొలి సమావేశంలో ఒకరోజు కేటాయించ నప్పుడు ఇంతవరకు ఒక్క మంత్రి వర్గ సమావేశాలకూ హాజరుకాలేదుకనుక నేను ఈ విషయమై ఏమీ చెప్పలేను ఈ సమస్య విషయంలో మా పార్టీ నిర్ణయానికి నేను కట్టుబడి వుంటాను. రాజధాని సమస్య మీద స్వేచ్ఛగా వోటుచేసే వీలు అన్ని పార్టీల శాసన-భ్యులకు వుండాలి"

నిన్నరాత్రి మంత్రి లచ్చన్నగారు ఇక్కడికి వచ్చారు కరేకరు పర్సనల్ అసిస్టెంట్ శ్రీ కె పాంబతిరావుగారు గొందరు కృషికార్ లోక్‌పార్టీ నాయకులు ఆయనకు స్వాగతమిచ్చారు

ఈనేత పుదయం వ్యవసాయశాఖ మంత్రి లచ్చన్నగారు ఇక్కడి నుంచి నిడుబ్రోలు వెళ్ళారు అక్కడి నుంచి నేటిరాత్రి కర్నూలు వస్తారు.

కొత్త రఘురామయ్య గారి ఉద్బోధ

విజయవాడ, నవంబరు 15: "రాజధాని నిర్ణయంలో సుకం తెప్పటకుకు వేరాయని నా అభిప్రాయం రాజధాని ఒకరిచ్చేదిగాదు ప్రజాప్రతినిధులుగా ఎన్నిక శాసనసభ్యుల నిర్ణయంపై ఆధారపడివుంటుంది సమం దర్శించ

(3 వ పేజీ చూడుడు)

స్థానికసంస్థల ఆదాయాభివృద్ధి

కేంద్రం కొన్ని సూచనలు చేసిందని తిమ్మారెడ్డిగారి ప్రకటన

మదనపల్లి, నవంబరు 15: ఆంధ్రలో స్థానిక సంస్థల ఆదాయాభివృద్ధికి కేంద్రప్రభుత్వంకొన్ని సూచనలు చేసిందనీ వాటిని గురించి రాష్ట్రప్రభుత్వం తన అభిప్రాయాలు త్వరలో భారతి ప్రభుత్వానికి తెలియచేయగలదనీ స్థానిక పరిపాలనాశాఖమంత్రి పి తిమ్మారెడ్డిగారు నేడిక్కడ అన్నారు.

మంత్రి తిమ్మారెడ్డిగారు నేటి పుదయం ఇక్కడికి మూడుమైళ్ళ దూరంలోవున్న అంకిశెట్టిపల్లి గ్రామంలో అక్కడి లేపిక్ ట్రేయినింగ్ స్కూలు తనిఖీచేశారు ఆ తరువాతి సుమారు ఇరవై గజాల పొడవుగల కాలువని నిర్మాణంలో ఆ గ్రామస్థులకు మంత్రి తిమ్మారెడ్డిగారు సహాయపడ్డారు

కర్నూలు శాశ్వత రాజధానిగా పనికిరాదు

పట్టాభిరామారావుగారి అభిప్రాయం

కర్నూలు, నవంబరు 16 "మొదటినుంచి, ఈ నాటివరకు, ఎన్ని తీకీ సూడా కర్నూలు శాశ్వతరాజధానిగా పనికిరాదనే నా అభిప్రాయం శాశ్వతరాజధాని సమస్య ప్రస్తావనకిది సమయంగాదు రాష్ట్రాల పునర్నిర్మాణ విచారణాసంఘ నిర్ణయంపై కేంద్రం నిర్ధారణ జేసేవరకు ఈ ప్రస్తావన రాదు" అని ఆంధ్రప్రభుత్వ విద్యామంత్రి బులుసు ప్రభాకర పట్టాభి రామారావుగారు నేడు పత్రికాప్రకటనలో తెలియచేశారు

న్యూఢిల్లీ, నవంబరు 16 ప్రజాసభ పందవ సమావేశం ఈ మధ్యాహ్నం 1-30 కు ప్రారంభమైంది స్పీకరు మావలంకర్ అధ్యక్షతవహించారు

పండిట్ నెహ్రూ 65 వ జన్మదినోత్సవ పందర్భంగా ఢిల్లీలో జరిగిన బహిరంగసభలో కొందరు పసిపిల్లలు పండిట్ నెహ్రూకు పూలదండలు సమర్పిస్తున్న దృశ్యం

కర్నూలు కడప కాలవ నీటి సప్లయి

ఉప ముఖ్యమంత్రి వద్దకు రాయబారం

కర్నూలు, నవంబరు 18: కడప కర్నూలు కాలువకు 56 57 మైళ్ళ మధ్య నీటిమట్టం మరో రెండడుగుల పెంచవలసిన అవసరం వివరించుతూ లక్ష్మీపురం, పారిశోట, తాటవాడు, గాజపురం, మండ్లెం గ్రామాలకు చెందిన రైతుల తరపున కర్నూలు జిల్లా కృషికార్ పార్టీ కార్యదర్శి ఎమ్. వెంకటయ్యగారు ఉపముఖ్య మంత్రి వద్దకు రాయబారం వెళ్ళి ఒక విజ్ఞప్తి సమర్పించారు ఈవిధంగా యేర్పాటు చేయడంవల్ల ఆప్రాంతంలోని గ్రామస్థులకు అనేక ప్రయోజనాలుండగలవని కూడా వెంకటయ్యగారు ఆవిజ్ఞప్తిలో వివరించారు.

"రాజధానిగా కర్నూలు నిర్ణయాన్ని బలపర్చలేని మంత్రులు రాజీనామా ఇవ్వాలి"

మంత్రివర్గ నిర్ణయానికి ఎవరూ భిన్నంగా మాట్లాడరాదని ఉపముఖ్యమంత్రి ఆదేశం

లచ్చన్నగారి ప్రకటన తమను 'గజిబిజి'చేస్తున్నదని ప్రకటన

[ఆంధ్రపత్రిక విలేఖరి]

కర్నూలు, నవంబరు 16: కర్నూలు శాశ్వతిక రాజధాని అని ఆంధ్ర మంత్రివర్గం నిర్ణయించింది ఇందుకు భిన్నంగా మంత్రులెవ్వరూ మాట్లాడటానికి వీలులేదు. ఏటికొకరు కోటికొకరు మంత్రులు లాగడం మొదలుపెడితే ఏ మంత్రివర్గమూ నిలవజాలదు మంత్రులంతా ఒకదారిన పోయి, ఆ ప్రకారం వ్యవహరించడానికి పని చెయ్యాలి లేకపోతే ఆ విధంగా పనిచేయ లేనివారు రాజీనామా నివ్వాలి ఈ దెబ్బతో ఈ రాజధాని సమస్య శాశ్వతంగా పరిష్కారమైపోవాలి" అని ఆంధ్ర ప్రభుత్వ ఉపముఖ్యమంత్రి నీలం సంజీవరెడ్డిగారు ఇవ్వాళ పత్రికా ప్రతినిధులతోటిలో మాట్లాడుతూ చెప్పారు

విజయవాడ గుంటూరుకే రాజధానిగా శాసనసభ్యులు బలపరచాలని లచ్చన్నగారిచ్చిన ప్రకటనకు తాము గజబిజి పడిపోయామని సంజీవరెడ్డిగారు అన్నారు

వారిని అడిగిన ప్రశ్నలు వారిచ్చిన సమాధానాలు ఇక్కడ ప్రచురిస్తున్నాము

ప్ర -శాసనసభలోని బలురు ఆంధ్రకాంగ్రెసుపక్ష సభ్యులు రాజధాని సమస్యపై ఓటింగు స్వేచ్ఛ కోరారు గదా దాన్ని గూర్చి మీకేమైనాబాధ వచ్చినదా?

ప -"ఇంతవరకు నాకేమీ రాలేదు. [నవ్వులు] వారు కొంత పత్రికల్లో ప్రకటన కోసం మాటిలుంటారు వారికి పుస్తకంగా లభించింది శాసనసభ కాంగ్రెసు పక్షంలో ఆ పల్లురు ఈ సమస్యను గూర్చి ప్రస్తావించ వచ్చు అ విషయమై పరిపూర్ణమైన స్వేచ్ఛతో చర్చించవచ్చు ఏ విషయాన్ని గూర్చి పార్టీవారు చర్చించరాదని నేను అనుకోనేంత లేదు. ముఖ్యంగా రాజధాని విషయాన్ని

(3-వ పేజీ చూడుడు)

పంచవర్ష ప్రణాళిక అమలుకు ఆంధ్ర వాటాలో మిగిలిసధనం 35 కోట్లే

కార్యక్రమంలో జరగవలసిన మార్పులపై ఆంధ్ర అధికార్లతో హెజ్జాడీ సమాలోచనలు

మదరాసు, నవంబరు 16 ప్లానింగ్ కమిషన్ నిర్ణయించిన ప్రథమ పంచవర్ష ప్రణాళిక అభివృద్ధి కార్యక్రమం నిమిత్తం అవిభక్త మదరాసు రాష్ట్రానికి కేటాయించిన 140 కోట్లలో, ఆంధ్రరాష్ట్రపు వాటా మొత్తం రూ 51 కోట్లులనీ, అందులో ఇదివరకే ఆంధ్రరాష్ట్ర వాటాలో దాదాపు 20 కోట్ల రూపాయలు వ్యయమై, 35 కోట్ల రూపాయలు మాత్రం ఇప్పుడు మిగిలియున్నదని తెలుస్తున్నది

మదరాసు రాష్ట్రంనుండి ఆంధ్రరాష్ట్రం విడిపోయిన కారణంచేత, పంచవర్ష ప్రణాళికలో ఆంధ్రరాష్ట్రి అవసరాల దృష్ట్యా ఏవిధమైన మార్పులను చేయవలసి వుంటుందనే విషయాన్ని ఆంధ్రరాష్ట్ర ప్రభుత్వాధికారులతో చర్చించి, మరూలోచనలు జరపడానికి వచ్చేసిన ప్లానింగ్ కమిషన్ కార్యక్రమ సలహాదారు శ్రీ వి యస్ హెజ్జాడీ (ఐ సి ఎస్) ఇవాళ ఆంధ్ర రివిన్యూబోర్డు కార్యాలయంలో మొదటి పక్షము శ్రీ ఉన్నికృష్ణ గారి నధిలో ఆంధ్ర ప్రభుత్వ వివిధశాఖల ఉన్నతోద్యోగులతో ఆంధ్రకు సంబంధించిన పంచవర్ష ప్రణాళిక కార్యక్రమముల విషయమై సమాలోచనలు జరిపారు

ఈ చర్చలు మధ్యాహ్నం 12గంటలకు ప్రారంభమై దాదాపు 1 గంటసేపు జరిగాయి

పై సమావేశానికి ఆంధ్రరిజిస్ట్రార్ బోర్డు ప్రధానసభ్యులు శ్రీ కె యం ఉన్నికృష్ణ ఐ సి యస్ రెండవ సభ్యులు శ్రీ యం పి పాయి ఐ సి ఎస్ వ్యవసాయడైరెక్టరు శ్రీ యం కాంతిరాజ్, పెడికల్ సర్వీసు అ డైరెక్టరు డా॥ యం వీర మునయ్య, పబ్లిక్ హెల్తుడైరెక్టరు డా॥ డి సుబ్బరావు, విద్యాధికారి చీఫ్ ఇంజనీరు శ్రీ టి జర్ సోనుయాజులు పశుసంవర్ధకశాఖ రిజిస్ట్రారు, శ్రీ కె యస్ సుబ్రహ్మణ్యం పాయడు రోడ్ ట్రాఫిక్ బోర్డు కార్యదర్శి పక్కీర్ అహ్మద్, విద్యాశాఖ డైరెక్టరు శ్రీ యస్ గోవిందరాజులు నాయుడు, పశుసంవర్ధక శాఖ డైరెక్టరు మేజరు టి మురారిగారు యింకా యితరశాఖాధికారులు చర్చలలో పాల్గొని, తమ తమ శాఖల అవసరాల విషయమై క్లుప్తంగా తెలియజేసినట్లు తెలుస్తున్నది

హెజ్జాడీగారు అన్నిశాఖల అధికారులతో పరూ సమావేశాన్ని తర్వాత, రెవిన్యూబోర్డు సభ్యులైన శ్రీ ఉన్నికృష్ణ, శ్రీ పాయిగార్లతో ప్రత్యేకంగా కొంతసేపు సమాలోచనలు జరిపారు ఆయన మళ్ళీ యీ సుధ్యా 8 గంటలకు, తిరిగి నవంబరు 19 న తేదీన కూడా ఆంధ్రశాఖల అధికారులను పిల్చుకొని పంచవర్ష ప్రణాళిక కార్యక్రమముల క్రింద ఆయాశాఖల ప్రత్యేక అవసరాలను, చేయవలసిన మార్పులను గూర్చి చర్చిస్తారు

శ్రీ హెజ్జాడీ తెలు ఎలుండి యిదే విధంగా మదరాసు రాష్ట్రం అధికారులతో పంచవర్ష ప్రణాళిక వ్యవహారాల విషయమై చర్చించగలరని తెలుస్తోంది

చేనేత సత్యాగ్రహంలో ప్రగడకోటయ్యగారి అరెస్టు

కరీంనగర్, నవంబరు 16: ఇక్కడి జరుగుచున్న చేనేత పారిశ్రామికుల సత్యాగ్రహం పందర్భంలో 144 వ సెక్షన్ నిబంధనల నుల్లంఘించినందుకు శ్రీయుతులు ప్రగడ కోటయ్య ఆర్కుల కోటయ్య, బుద్ధిటి అదియ్య గారలతోసహా 20 మంది చేనేత పారిశ్రామికులు నేడు అరెస్టయినారు

సరిహద్దు 'నల్లచట్టము'ను రద్దుచేయ నిరాకరణ

లాహోరు, నవంబరు 15 పంజాబ్ శాసనసభ ప్రతిపక్షనాయకుడు సరిహద్దు రాష్ట్రాల నిబంధనలను రద్దుచేయ పత్రికా సూత్రధారి సమావేశం ముఖ్యమంత్రి పర్దార్ అబ్దుల్ రషీద్ నిరాకరించారు ఈ నిబంధనలను రద్దుచేయాలని ప్రతిపక్షం వారు శాసనసభలో కోరగా వారి నిరాకరించారు

అకస్మికసమ్మెకు రాజమండ్రీ రైల్వే పనివారి విఫల ప్రయత్నం

కాకినాడ, బిట్రగుంట ప్యాసింజర్ల బండ్లకు ఆటంకం

విజయవాడ, నవంబరు 16: పశ్చిమంలో విజయవాడ డి టి యస్ శ్రీ సి వి మీనన్‌గారు రైల్వే పోలీసు సూపరింటెండెంటు శ్రీ ధనరాజులు నాయుడుగారితో రాజమండ్రి వర్కి తనదర్శన రైల్వేస్టేషనందు అంటరైల్వేపనివారు సంకల్పించిన సమ్మె ప్రయత్నం నిలిచిపోయింది

అధికారులకు తెలియపరచకుండా యీ పుదయం సమ్మె చేయాలని పాలు కనతరగతికి చెందిన రైల్వేపనివారలు (డ్రైవరు తదితరులతోసహా) అకస్మాత్తుగ నిర్ణయించారని యిదట చేరిన వార్త తెలుపుకున్నది తమకు అడ్వాన్సుయిచ్చిన మూడు నెలలజీతం (సరదా బాధితులకు) ప్రత్యేక బోనస్‌గా (సరదాబాధితులకేనందున) గుర్తించాలనీ, మొదట పప్పుకున్నట్లు 86 వాయిదాలలో తిరిగి వసూలు చేయరాదనీ కోరుతూ కోరారట

వార్త తెలియగానే శ్రీ మీనన్ డి టి యస్), శ్రీ ధనరాజులు నాయుడు (రైల్వే పోలీసు) గారి తోను, తమ పోలీసు సిబ్బందితోను, పరికరాలతోను, మనుష్యులతోను, డ్రైవర్లు గార్డుల (అత్యవసర ఉద్యోగులు) తోను కలసి రాజమండ్రికి రాత్రి బయలుదేరి వెళ్ళారు

తూర్పుగోదావరి పనిచేసు విభాగానికి చెందిన పనివారలు పర్వాపురం - కాకినాడ ప్యాసింజరును 15 నిముషాలు, కాకినాడ-బిట్రగుంట ప్యాసింజరును గంట సేపు నిలిచేశారనికూడా తెలిసింది. సమ్మె అక్రమమనీ, ఆ నిర్ణయంతప్పు కోమనీ, చట్టబద్ధమైనమార్గాలు అవలంభించమనీ, శ్రీ మీనన్ పనివారలకు చెప్పారు ఆ పిదప పనివారు యీతుదయం గం 9-30 లకు తిరిగి పనిలో చేరారు

అటు నిన్నటి సమ్మెచేయాలని పనివారు నిర్ణయించి సమయం కుదరనందున యివ్వాలికి వాయిదా వేశారని తెలిసింది తాము వారుండే తెలిసి అధికారులు తగు జాగ్రత్త తీసుకోవడం జరిగింది. (సమ్ మి.)

మొసాదిక్‌ను విచారణచేసే అధికారం తనకు వున్నదట

—కోర్టు నిర్ణయం

హేగ్, నవంబరు 16 డా॥ మొసాదిక్‌ను, బ్రిగేడియర్ కాషి రైహీని విచారించే సామర్థ్యం, అధికారం తమకువున్నాయని, వీరిని విచారించడానికి జహేదీ ప్రభుత్వం నియమించిన ప్రత్యేక న్యాయస్థానం నేడు తన్ను గూర్చి తానే తీర్పుచెప్పుకుంది

వీరి ఈ తీర్పును డా॥ మొసాదిక్ కాంతిగానూ విన్నారుగాని, బ్రిగేడియర్ రైహీ కొంత ఆందోళన చెందారు న్యాయస్థానం అధ్యక్షుడు డా॥ మొసాదిక్, బ్రిగేడియర్ రైహీల చేసిన వాదాలను అన్నింటిని తిరస్కరిస్తూ వీ వాదాలు ఏమీ నిల్వవు కిన్న ప్రత్యేకమైన రాజకీయ కేసులను వేటికి విచారించడం లేదు నీవు అతి హీనమైన నేరస్థుడవని విచారించడం జరుగుతున్నదని అన్నారు

న్యాయస్థానం అధ్యక్షుడు తీర్పు తన తీర్పును చదివిన అనంతరం కోర్టు సమాసా మొసాదిక్ మీద ఆరోపితమైన నేరాలను, రైహీమీద ఆరోపితమైన నేరాలను చదివారు దేశద్రోహం చేసినందుకు, రాజరికాన్ని కూలద్రోసి రిపబ్లిక్‌ను స్థాపించడానికి, నీవు అధ్యక్షుడవై, డా॥ ఫుజేమీ ప్రధాని మంత్రియై దీన్ని పడిపోకుండానికి ప్రయత్నించినందుకు, మజిస్ట్రేటుచేసినందుకు, బర్రరుపు ఉత్తర్వును పాలించనందుకు, నీవు పదవంతెందిన రోజున 48 మంది పౌరులను చంపించి వందలకు మరణశిక్ష విధించాలి అని డా॥ మొసాదిక్‌ను గురించిన ఆరోపణలలో వుంది రైహీకూడా ఇట్టి శిక్షనే కోరుతూ, నేరం మాత్రం ఈ అన్ని పనులలోను మొసాదిక్‌కు సహాయంగా నిల్వలేదని ఆరోపించబడింది

తిరిగి పోమవారంనాడు విచారణ జరుగుతుంది

మొసాదిక్, రైహీలను విచారించే అధికారం తనకు వున్నదని జహేదీ న్యాయస్థానం స్వయంతీర్పు.

గంటల పంచాంగం

శ్రీ విజయ సం॥ కార్తిక శు॥ ఏకాదశి 1953 నం॥ నవంబరు 17 మంగళవారం సం॥ఏకాదశి పా ౫-46ఉ॥ రా10-11 వ్యర్యం వ 9 6 ల 10 34 వ
శు॥ ద్వాదశి నవంబరు 18 బుధవారం బు॥ ద్వాదశి వ 2-10 శేష పా 7-47 వర్జ్యం వ 8 59 ల 10 25 వ

ఆంధ్రపత్రిక

ఒకరోజుకు యిచ్చకరించిన కరణం
ప్రత్యేకము వక్త మనంబుకు కనిన ఆ
కొడుకుకి కనిపేయుటకుకి కరాయుటకు
పరమపర్యవరణం కింద (మహా-రకము)

శ్రీ విజయ సం॥ కార్తిక శు॥ ఏకాదశి
మంగళవారం

విశాలాంధ్ర ఉద్యమం

'విశాలాంధ్ర' మన లక్ష్యం గాదు హైదరాబాదు రాజధానిగా విశాలాంధ్ర ఏర్పడినా మనం మన గమ్యస్థానాన్ని చేరినట్లు గాదు నేడేర్పడిన ఆంధ్ర రాష్ట్రం, ముందేర్పడనున్న విశాలాంధ్ర, ఆంధ్ర జాతీయ విశాలాన్ని, ఆంధ్రభాషాసాహిత్యముల అభివృద్ధిని, ఆంధ్ర సంస్కృతి, సంప్రదాయముల సముద్ధరణను సాధించడానికి ప్రయోజనపడవలసిన పరికరములు మాత్రమే

ప్రత్యేకాంధ్ర రాష్ట్రం ఏర్పడ్డంతో మన సంస్కృతి, సంప్రదాయముల సముద్ధరణ జరగదు ఆంధ్రజాతి విశాలం చెందదు. ఆంధ్రుల రాజకీయ, ఆర్థిక, సాంఘిక సమస్యలు పరిష్కారం కావాలవు, అలాగే విశాలాంధ్ర ఏర్పడినంత మాత్రాన ఆంధ్రైక్యత సిద్ధించదు. మన ప్రాచీన ప్రాభవాన్ని తిరిగి పొందలేము వీటన్నింటిని సాధించడానికి ఆంధ్రులు సమష్టి, సమైక్యకృషి అవసరం అవిభక్తమైన కృషి చేయడానికి ఆంధ్ర విశాలాంధ్ర రాష్ట్రాలు దోహదం చేయగలవు

నేడు విశాలాంధ్ర ఉద్యమానికి నాయకత్వం వహించిన వారు ఈ ఉద్యమాన్ని ఈ దృక్పథంతో నిడపడం లేదు. క్రిందటి శని, ఆదివారాల్లో హైదరాబాదులో జరిగిన విశాలాంధ్రమహాసభ స్థాయిసంఘ సమావేశంలో అయ్యదేవర కాళేశ్వరరావుగారు మొదలు బలుసు ప్రభాకర పట్టాభి రామారావుగారివరకుగల ఆంధ్రనాయకులు చేసిన మహోన్నత వ్యాసాలు ఈ యథార్థాన్నే చాటుచున్నవి ఈ సమావేశానికి అధ్యక్షత వహించిన కాళేశ్వరరావుగారికి విశాలాంధ్ర రాజకీయప్రతిపత్తిని గురించి ఒక ఖచ్చితమైన అభిప్రాయం లేదు, "విశాలాంధ్రపార్టు 'ఎ' రాష్ట్ర ప్రతిపత్తిని అనుభవించాలని నా ఆశయం కాదుకూడదు రాజ్ముఖులపద్ధతి ఉండితీరవలసిందేనని భారతప్రభుత్వంవారు పట్టుబట్టితే అవిషయమై మేమేమీ జగడం పెట్టుకోము" అభివృద్ధిని, ఐక్యతను గాఢంగా కాంక్షిస్తున్న ఆంధ్రులు ఎవ్వరూ కాళేశ్వరరావుగారి ఈఅభిప్రాయాలతో ఏకీభవించరు ఆంధ్రులు రాజప్రముఖ్ పదవిని గుర్తించరు రాజప్రముఖ్‌తో ఏర్పడే విశాలాంధ్రను అంగీకరించరు అనలు కేంద్ర ప్రభుత్వమే ఈ పదవులను రద్దుచేయాలని ఆలోచిస్తున్నది కేంద్రప్రభుత్వం శీఘ్రంగా ఈ పదవులను రద్దుచేసి మేయు డానికి ప్రజా భిప్రాయాన్ని సంఘటితపరచవలసిన నాయకులు రాజప్రముఖ్ రాజీపడి దామని పలహా ఇవ్వడం ఎంతి మాత్రం హర్షించతగింది గాదు అట్టివారు విశాలాంధ్ర ఉద్యమ నాయకత్వానికి అర్హులుగారు ఏదోవిధంగా, ఏదోరూపంలో విశాలాంధ్ర ఏర్పడితే చాలునే ఈ మనస్తత్వం అత్యంత ప్రమాదకరం ఇట్టి మనస్తత్వంగల నాయకులు హైదరాబాదునగరాన్నికూడా విశాలాంధ్రకొరకు త్యాగం చేయగలరు

హైదరాబాదు సమావేశాన్ని ప్రారంభించిన ఆంధ్ర రిపబ్లిక్ మంత్రి కిడవ కోటి రెడ్డిగారు ఏమాత్రం బాధ్యతి లేకుండా ప్రసంగించారు వీరికి ఇప్పటికీ ఆంధ్రదేశం అంతా ఒక్కటే అన్నభావం కలగ లేదు "రాయలసీమ వెనుకబడిన ప్రాంతమే తెలంగాణా కూడా వెనుకబడిన ప్రాంతమే మీరూ, మేమూ ఏకమైతే సర్కారుబిల్లాల ప్రజలు ఏం చేయగలరు?" అన్నధోరణిలో వీరు ప్రసంగించడం ఏమాత్రం సమంజసంగా లేదు విశాలాంధ్రలో రాయలసీమ, తెలంగాణా, కోస్తా "ప్రాంతాలు" అనేవి ఉండవు ఉండరాదు ఈ ప్రాంతీయ దృక్పథాలే, ఆంధ్రరాష్ట్రావతరణకు అవరోధాలను కల్పిస్తూవచ్చినవి విశాలాంధ్ర సత్వర సాధనకు కూడా ఇవి అవరోధాలు కాగలవు

మాకు తెలిసినంత వరకు తెలంగాణా ప్రజలు విశాలాంధ్రలో చేరుటకు ఎట్టిషరతులూ విధించ లేదు. ఎట్టిహామీలనూ కోరలేదు వాస్తవానికి విశాలాంధ్ర ఉద్యమం తెలంగాణాలోనే ప్రారంభమైంది విశాలాంధ్ర శీఘ్రంగా ఏర్పడాలనే వాంఛ తెలంగాణా ప్రజల్లో ఉన్నంతగాఢంగా మరి ఏప్రాంత ప్రజల్లోనూ లేదు విశాలాంధ్ర తమదేనని, తమ రాజ్యంలో తమకు న్యాయం జరగగలదని వారికి సంపూర్ణ విశ్వాసంవుంది ఆంధ్రులలో, వారు ఏప్రాంతానికి చెందిన వారైనప్పటికీ, ఒకరుమరొక్కరు తక్కువ లేదని, అందరూ సమానమేనని వారి భావం కనుకనే వారుఒకరికి అధిక్యతను అంటగట్టి వారి నుండి హామీలను అర్థించుట లేదు.

అయినా కడప కోటిరెడ్డి గారు ఈనాడు శ్రీబాగుఒడంబడికకు అవసరంగాని అస్కారం గాని లేదనిచెప్పినా, ఆ మనస్తత్వాన్ని వదులుకోలేక తెలంగాణాకు హామీలు యివ్వబూనుకున్నారు శ్రీబాగుఒడంబడికలకు ప్రజాస్వామిక వ్యవస్థలో స్థానం లేదని వీరుఎప్పుడు గ్రహించగలిగారో తెలియదు! పదిహేను సంవత్సరాల క్రితం వీరు ఈ ఒడంబడికను కోరి సవ్వడు ఆంధ్ర రాష్ట్రంలో ప్రజాస్వామిక వ్యవస్థ ఏర్పడిదని భావించారా? తరిగి రాష్ట్రం ఏర్పడనున్న సమయంలో శ్రీబాగు ఒడంబడిక అమలుజరగాలని పట్టుబట్టి నప్పుడు కూడా వీరు ఆంధ్ర రాష్ట్రం ప్రజాస్వామిక రాజ్యం గాదని, వయోజనులకు వోటుహక్కు వుండదని తెలవోశారా? ఏమైనా ప్రజాస్వామిక వ్యవస్థలో ఇలాంటి ఒడంబడికలకు స్థానం లేదని ఇప్పటికైనా శ్రీకోటిరెడ్డిగారు గ్రహించుట రాష్ట్ర భవిష్యత్తుకు శుభసూచకమే.

ఈ విశాలాంధ్ర మహాసభ స్థాయిసంఘ సమావేశానికి హాజరైన మరొక ఆంధ్రమంత్రి పట్టాభిరామారావుగారు కొంచిత్యం లేకుండా మాట్లాడారు హైదరాబాదు ప్రభుత్వం విశాలాంధ్రకు ఎముఖంగావున్నదని దూషించుకొని, హైదరాబాదు ప్రభుత్వ సహాయ సహకారాలను పొందడానికి కృషిచేయాలని 'సంస్థాన్' ప్రజల నుద్బోధించారు రాష్ట్రవిభజన విషయంలో వీరు ఉమ్మడిరాష్ట్ర మంత్రిగావుండి ఆంధ్రకాంగ్రెస్‌తో ఏవిధంగా వ్యవహరించారో గుర్తుకు తెచ్చుకుంటే హైదరాబాదు మంత్రులను గురించి వీరి విధంగా మాట్లాడి వుండేవారు గాదు విశాలాంధ్రను ఆంధ్ర హైదరాబాదు ప్రభుత్వాలు వాంఛించినా, వాంఛించక పోయినా అందుకు ఆ ప్రభుత్వాలు కృషిచేసినా చేయక పోయినా ప్రజలు గాఢంగా మనస్ఫూర్తిగా వాంఛించిన గాని ఏర్పడదు "ఆంధ్రులు కోరుతున్నారు గనుకనే ఆంధ్ర రాష్ట్రాన్ని ఏర్పాటు చేస్తున్నాం" అనీ, "ఆంధ్రరాష్ట్ర స్థాపనకు ఆంధ్రప్రజల అభిమతమే ముఖ్యం"అని ప్రధాన మంత్రి నెహ్రూ ప్రకటించిన సంగతిని మంత్రి పట్టాభి రామారావుగారు మర్చిపోలేదనుకుంటాం విశాలాంధ్ర కూడా అలాగే ఏర్పడుతుంది

ఆంధ్రరాష్ట్ర నాయకులు తమరాజకీయాలను తెలంగాణాలోకి దిగుమతిచేయక, విశాలాంధ్ర ఉద్యమాన్ని తెలంగాణా నాయకులే నిర్వహించడానికి అనుకూలమైనపరిస్థితులు కల్పించి ఆ ఉద్యమానికి అధిక బలాన్ని చేకూర్చడానికి మాత్రమే కృషిచేస్తే చాలు, విశాలాంధ్రకూడా త్వరలోనే ఏర్పడుతుంది మననాయకు లీ విషయాన్ని గుర్తింతురుగాక

పాకిస్తాన్లో అమెరికా స్థావరాల ఏర్పాటు

డల్లెస్‌తో భారత రాయబారి సమావేశం

వాషింగ్టన్, నవంబరు 15 పాకిస్తాన్లో అమెరికా స్థావరాల ఏర్పాటు విషయమై ఆ రెండుదేశాలకూ సంప్రతింపులు జరుగుతున్నాయన్న సందర్భంలో భారతదేశ రాయబారి శ్రీ ఎల్ మెహతా శెలవు పాయంత్రం అమెరికా విదేశాంగమంత్రి జాన్ ఫాస్టర్ డల్లెస్‌ను ఆయన కార్యాలయంలో కలుసుకోబోతున్నట్లు తెలిసింది

ఈ విషయమై న్యూఢిల్లీలో భారత ప్రధాని నెహ్రూ చేసిన ప్రకటనను ఇక్కడి అధికారవర్గాలూ రాజకీయ పరాయణకూడా అత్యంత శ్రద్ధతో పరిశీలించారు

ఈ విషయమై సంప్రతింపులు జరగబోవని ఏర్పాటైనప్పటికీ, అవి అంతే దూరంలో లేవని, భారతదేశానికి ఏమి జరుగుతున్నది తెలియచేస్తూ, భారతదేశ అభిప్రాయాలను దృష్టిలో వుంచుకోవడం మరుతుందనీ అమెరికా అధికారులు ఇదివరలో భారతీయాధికారులకు తెలియచేసినట్లు తెలిసింది అయితే యిది కొన్నిరోజుల క్రితం సంగతి మరి పరిస్థితిలో ప్రస్తుతి తాజా ఎరిణామా లేమిటో తెలియలేదు

ప్రపంచశాంతికి కార్యక్రమట్టే ఈ విషయమై శ్రద్ధాసక్తులు కనబరచడంలో ప్రాధాన్యక్రమం ఈ విధంగా వుంది: అమెరికా సైనిక రక్షణ వ్యవస్థ (సెంటగన్), పాకిస్తాన్, అమెరికా విదేశాంగ శాఖ, ఇంతి వరకూ విదేశాంగశాఖవారి ఛాంద్రస్మృదువుగా వుండవచ్చు అయితే వారుకూడా భారతదేశానికి తెలియచేస్తూ వుండడం, వారి అభిప్రాయాలను దృష్టిలో వుంచుకోవడం జరుగుతుందంటూ, ఏ నిర్ణయం జరిగినా దానికి భారతదేశం ఒప్పందలక్షంకడం అవసరంకాదని స్పష్టం చేసినట్లు తెలిసింది

సమితి కాజకీయ సంఘ సమావేశాలు అయోధ్యవిషయమై చర్చలలో పాలియటి ప్రతిపత్తి వైఖరిస్కీ ఈ స్థావరాలవిషయమై మ్యాయార్థు హెరాల్డ్ ట్రిబ్యూన్ పత్రిక ప్రచురించిన ఒక పటాన్ని చూపించారు అందులో మధ్య సోవియట్ రష్యా, దానియుటూ ఉత్తరధృవానికి దేశాలు దూరాలలో ప్రపంచమం మంతటాగల అంగో అమెరికన్ సైనిక స్థావరాలు చూపబడ్డాయి ప్రస్తుతం టర్కీలోనూ ఫిలిప్పీన్స్‌లో గల స్థావరాల మధ్య చాలా ఎడం వున్నట్లు కూడా అందులో చూపబడింది

పంటలకు తెగుళ్ళు

పనరి, నవంబరు 14: పుత్తూరు తాలూకాలో పరిపంటకు తెగులుపట్టి రైతులకు నష్టం కలగకేస్తున్నది గడ్డు రోజులనుంచి బైటపడినామనే ఉత్సాహంతో పంటలు వేసిన రైతులు చేదు పంటలకు కచ్చిన తెగుళ్ళుచూచి చాలా నిరుత్సాహపడుతున్నారు

పలుసరాజ్యాలలో ఏషమ పరిస్థితి: జాత్యహంకారం

ప్రధాని నెహ్రూ తీవ్రఖండన

న్యూఢిల్లీ, నవంబరు 15: రెండోప్రపంచయుద్ధం అయిన తర్వాత కొంచెంగానైనా తగ్గినట్లు కన్పించిన పలు రాజ్యాధిపతుల పరరాజ్యాపహరణవాంఛ తిరిగి ఇప్పుడు బిగిసి, తీవ్రరూపాన్ని దాలుస్తున్నట్లు తోస్తున్నదని భారత ప్రధాని పండిత జవహర్‌లాల్ నెహ్రూ నేడు పత్రికావిలేఖరులతో మాట్లాడుతూ వ్యక్తం చేశారు

ఈ విధానం ఈ విధంగా అవడం నిజంగా విచారకరంగావుంది ఇందు వల్ల ప్రపంచంలో అస్థిరత్వం ఎక్కువ పెరుగుతుందిగాని తగ్గదుఅనగూడా అయిన అన్నారు.

ఆసియాలోను, ఆఫ్రికాలోను ప్రజలు రాజకీయంగా చైతన్యవంతులు అవుతున్నారని, ఇన్నికోట్ల మంది జనాన్ని విరసులనగా చేసుకుంటున్న ఈ విధానాలవల్ల ప్రపంచశాంతి సుస్థిరత్వాలకు దోహదం చేసారదని ఆయన హెచ్చరించారు అంతేగాక ప్రపంచ సమస్యలను కూడ పులమ దృష్టిలో వుంచుకోవిగాక, యుద్ధ వ్యూహాలకు సంబంధించిన ఆలోచనలతో నిశీలించడంకూడా ప్రపంచానికి ఉపద్రవకారి అయిన విషయంగా పరిణమిస్తున్నదిన్నారు. అయితే, చివరికి ఈ వ్యూహాలు, ఈ సైనిక స్థావరాల నిర్మాణాలు గమనంలోకి వచ్చేదాకా అంతిలో గమనంలోకి వచ్చేది పెత్తరు, చీమువున్న మనుష్యజనం అని ఆయన ఈ పలువిధాజ్ఞాధికారులను వారి మిత్రులను హెచ్చరించారు

ఈ పలసర జ్ఞాధికారుల విధానాలలో క్రూరత్వం పెరగడం అన్నది ఒక్క ఆఫ్రికా మొదలైన ప్రాంతాలలోనేగాక, ప్రపంచంలో అట్టి ప్రాంతాలున్న ప్రతిచోట పెరగడం గమనించదగిన విశేషంగాను, విచారించదలసిన విశేషంగాను వున్నదని ప్రధాని నెహ్రూ పేర్కొన్నారు ఇందులో రెండురకాల విధానాలు వున్నాయి ఒకటి రాజకీయాలకు సంబంధించింది రెండోది జాతీయతా కాదానికి సంబంధించింది ఆఫ్రికాలో జాత్యాహంకారం కొత్త తీవ్రతపాలు చేస్తున్నది. అంగుకు దక్షిణ ఆఫ్రికా ప్రభుత్వం జాతివారణం రెండో ఉదాహరణం మధ్య ఆఫ్రికా ఫెడరేషనులు ఈ ఫెడరేషనులో కొత్త పార్టీలు తలెత్తుతున్నాయి. కొత్త ఆలోచనలు కన్పిస్తున్నాయి. అయితే ఇవి అన్నీ దక్షిణఆఫ్రికా వ్యవహారాలకుపూర్తిగా సమాంతరాలుగా వున్నాయి ఇట్టి విధానాలను, మనం ఎంతమాత్రం సహించేది లేదు ఎక్కడగాని, ఎవరిలోగాని, ఇట్టి విషయాలను గూర్చి రాజీలకు తావే లేదు ఈ విషయాన్ని గూర్చి మనం ఏమిచేయగలం అన్నది పరిశీలనగా ఆలోచించవలసిన విషయం అదీగాక దీన్ని గూర్చి అధికంగా నొత్తిన నోరు పెట్టుకు అవసరం గూడా మన పనికాదు కాకపోయినా, ఇట్టి జాతివివక్షత పద్ధతులతో మనం పాత్రు ఎన్నడూ కుదుర్చుకోం అట్టి పాత్రులకు తలఒగ్గం అని ఆయన ఖచ్చితంగా ప్రకటించారు

ఈ జాతివివక్షత విధానాలు ఎటు బలం చాలవో, అటు దెబ్బతిని పోతాయో గూడా నెహ్రూ ఈ సందర్భంలో కొంతగా వివరించారు జాతి వివక్షతగూడ ఆధారపడివున్న విధానం ఏదిగాని, అట్టికాలం బ్రతికదు. తెల్లవారు కానివారి పలసలను అరికట్టడం, వారిని తాముకాలూను కొన్న ప్రాంతాల్లోకి రానీయక పోవడం ఇట్టివిధానాలవల్ల దీన్ని నిల్పుదామన్న ప్రయత్నాలు జరుగుతున్నాయి కాని, ఇట్టిసమస్యలో శాశ్వతపరిష్కారం, తులపరచే శ్వేతజాతులు కాదు ధ్రువీకరంగా వుంటున్న జేరియులు ఒక రుపి దుమంది తెల్లజనం ఎక్కడి నుంచోవచ్చి, అధికారాన్ని చేలాయిస్తూ, మీరు మాకన్నా తక్కువవారన్నంటూ, జాతాహింసలు పెడుతూ వుంటే, ఆఫ్రికాలో, ఏఆఫ్రికన్ సహించాడుకో ఎంతకాలం సహిస్తాడుకో ఆఫ్రికా అంతిటిలోను కృతజ్ఞతారం అంతా ఇట్లావుంది అని ఆయనవివరించారు

బ్రిటన్ గయానా వ్యవహారాలను గురించి మాట్లాడుతూ, బ్రిటిష్ డాక్ లో వున్న ఇండియా హైకమిషనర్ గయానాకువెళ్లి, పరిస్థితులను పరిశీలించి, తమకు ఒకనివేదికను పంపివున్నాడని, తెలియచేశారు ఇంకా జగాన్ ఇండియాకు ఎప్పుడువచ్చేది తనకు ఇదమిద్దంగా తెలియలేదని, ఆయన ఇచ్చినటువచ్చినతర్వాత, ఆయనతో మాట్లాడినతర్వాత, తాను యీ విషయంలో చేయగల్గింది ఏమిటో చేస్తానని గూడా నెహ్రూ చెప్పారు

టి. ఎన్. నారాయణ గారి కాలధర్మం

దక్షిణాఫ్రికా భారతీయనాయకుడు గాంధీ పెంపుడుకొడుకు

జోహాన్స్‌బర్గు, నవంబరు 15: శ్రీ మన్నారాయణ ఇండియన్ కాంగ్రెసుఉపాధ్యక్షుడు శ్రీ టి ఎన్ నాయుడు నేడు జోహాన్సబర్గులో తమ స్వగృహంలో కన్నుమూసారు.

శ్రీ నాయుడికి దక్షిణాఫ్రికాలో మహాత్మాగాంధీ ప్రారంభించిన సాత్వికనిరోధోద్యమంతో దగ్గర సంబంధంవుంది. ఈయన్ను గాంధీజీ పెంపుడుకొడుకుగా పేర్కొనేవారు ఈయన ఇద్దరు కొడుకులు, ఇద్దరుకూతుళ్లు వున్నారు. భార్య ఇంకా బ్రతికివుంది

దక్షిణాఫ్రికా ఇండియన్ కాంగ్రెసు కార్యదర్శి యూసఫ్ దభాలియా శ్రీ నాయుడి మరణంవల్ల పానుభూతిని ప్రకటిస్తూ ఈయన మరణించడంవల్ల ఆ॥ భారతీయులేగాక, ఆఫ్రికనులుగూడా ఒక మహానాయకుణ్ణికోల్పోయినట్లు పేర్కొన్నారు.

అబాంకొండజాతిపై చర్యకు భారతప్రభుత్వ నిర్ణయం

విలేఖరుల గోష్ఠిలో నెహ్రూ వివరణ

న్యూఢిల్లీ, నవంబరు 15: 'ఇటీవల భారతి అధికారులపై అత్యాచారాలు చేసిన అబార్ కొండజాతులపై తీసుకునే చర్యలు కేవలము శిక్షాత్మకమైనవి మాత్రమే వుండవు ప్రాత్యాహం వల్ల ఆ ప్రాంతాలకు పరిపాలనముక్తి విసరించేవిగా వుంటాయి' అని ప్రధాని పండిత నెహ్రూ ఈ వేళ యిక్కడి తెలిపారు

పత్రికా ప్రతినిధుల సభలో ప్రసంగిస్తూ ప్రధాని ఇల్లా అన్నారు: ఆ ప్రాంతానికి విమానాల్లో సైనికులను పంపాము ఒక వారంలో వారు అక్కడికి చేరతారు కొండప్రాంతి మనిషి వల్లను, రక్షకోళలమూరాండ లేకపోవడంవల్లను ఆలస్యం జరిగింది చేరిన్లను పట్టేటేయడంలో బాధ్యతైనంతి తక్కువ నష్టం కలిగించాలని ఈ సైనికులకు ఉత్తరువులు జారీఅయినవి

సంఘటన వివరాలు

"కొంతమంది ఆధునిక ఒక రక్షణ దళంతో మూకుమ్మడిగా తూటాస్త్ర పరిహద్దు కొండప్రాంతానికి వెళ్లారు దళ పాయకుడు అజాగ్రత్తగా వున్నాడు తన శిబిరంవద్ద కాపలాకాస్తున్న సలుగురికిపిస్తోలు కిచ్చి వారందరికి ఆరడు పెలవుయిచ్చాడు. తాను పడి యోవింటూ కూర్చున్నాడు.

"అప్పుడు కొండజాతులవారువచ్చి ఇంటర్ ప్యూయిబ్యాలని తోరాలు గారిని లోపలికి తీసుకువచ్చారు వారు మొదట శాపలాకాస్తున్న సలుగురు సైనికులను పొడిచివేశారు. వెంటనే పైటహాంచివున్న తన వదలాడి కొండజాతులవారు ఇతర జాతులకు చెందినవారిపై లంఘించారు. ఆ ప్రాంతంలో యిప్పుడు పరిపాలనలేదు ఈఆశ్యపరిహద్దు ఏజన్సీ ప్రాంతాలలోని సులువైన పరిపాలనా విధానాన్ని ఆ ప్రాంతానికి విస్తరింపజేయ ప్రభుత్వం ప్రయత్నిస్తున్నది మాకు దైవ ఆధీనపు మేజర్ సింగు యిందుకే ఆ ప్రాంతానికి వెళ్ళాడు"

కలకత్తా ఢిల్లీమెయిలు పై విద్యార్థుల దాడి

ఉత్తరప్రదేశ్‌లో దుండగాలు

అలహాబాదు, నవంబరు 15 అలహాబాదుకు 55 మైళ్ల దూరమున వున్న ఖాకా రైల్వేస్టేషనులో విద్యార్థులు సమాజము కలకత్తా-ఢిల్లీ మెయిలుపై దాడిచేశారని యిక్కడి రైల్వేఅధికారులకు వార్తవచ్చింది.

ఈ దాడియాలముగ డ్రైవరు, ఫైర్ మెను, గార్డు యింకా కొందరు గాయపడ్డారు. గాయపడ్డవారికి ఫతేపూర్‌లో చికిత్స చేశారు

విద్యార్థులు రైల్వేస్టేషనుపై దాడి చేయడం యిదిరెండోమారు. మొదటి దాడి గతిసుక్రవారం అక్కడికి 65 మైళ్ళ దూరమువున్న మాల్వాయ్ స్టేషనుపై జరిగింది. ఈ దాడిలో రసరికి గాయాలు తగిలాయి రైల్వే ఆస్తికి కొంతనష్టం కలిగింది.

లాల్‌గంజి ప్రాంతంలో అల్లరులు

ప్రతాపగఢ్‌కు 20 మైళ్ళ దూరమున వున్న లాల్‌గంజ ప్రాంతంలో గత బుధవారంనాడు ప్రారంభమైనవి విద్యార్థులు పి డబ్ల్యు డి కార్యాలయానికి, పోస్టాఫీసుకు నష్టంకలిగించారు పోలీసుస్థావరంపై రాళ్ళు విసిరారు లాల్‌గంజ తీసుకొని వెళ్లుచున్న తపాలాసంచులను లాక్కుపోయారు అలరులను అణచివేయడానికి పెల్లిన పోలీసుస్టేషన్ అధికారిపై రాళ్ళవర్షం కురిపించారు పోలీసులకు తుపాకులు కాల్చగా ఒకవిద్యార్థి గాయపడ్డాడు. ఇద్దరు ఉపాధ్యాయులు, 14 విద్యార్థులు యీ సందర్భమున అరెస్టు అయినారు

శుక్రవారంనాడు తిరిగి అల్లరులు జరిగాయి. 800 మంది విద్యార్థులు ఒక తాత్కాలిక పోలీసు స్థావరములో పోలీసు సిబ్బందికి చెందిన వస్తువులను తగలబెట్టారు అనేక స్థలాలో టెలిఫోను తీగలను ఛేదించారు. పోలీసు దళం అక్కడికి వెళ్లగా విద్యార్థులు వారిపై ఇటికరాళ్లు విసిరారు. పోలీసులు మోటారులచుట్టు తుటాలు. పోలీసులు లాఠీచార్జి చేశారు. 18 మందిని అరెస్టు చేశారు జిల్లా అంతటా 144 సెక్షను జారీచేశారు

దౌర్జన్యం చేయవద్దని విద్యార్థి నాయకుని హెచ్చరిక

రాష్ట్రములోని కొన్ని భాగాలలో విద్యార్థులు చేస్తున్న దౌర్జన్యాన్ని రాష్ట్రీయ విద్యార్థి కార్యాచరణసంఘ సమాజేకర్త శ్రీ ఇంద్రిభాల్ త్రిపాఠీ తీవ్రంగా విరమిస్తున్నాడు

శ్రీ త్రిపాఠి ఒక ప్రకటనచేస్తూ విద్యార్థులు యిట్టి దౌర్జన్య చర్యలలో ఎటి సంబంధమూ పెట్టుకోవద్దనీ ప్రజాసౌకర్య దృష్టిలపై ఆధారపడి వుండేటట్లు, బలిష్ఠంగా ఉండేటట్లు చేయడానికి విద్యార్థులు తీవ్రంగా కృషిచేయాలి అని చెప్పుతున్నారు.

అబ్దుల్లాతో ఏకీభేదాలు

పరిష్కారం కావాలని నెహ్రూ అభిలాష

న్యూఢిల్లీ, నవంబరు 15: 'కాశ్మీరు శిబిరంలో కాశ్మీరెమ్మనూను షేక్ అబ్దుల్లానూను ఖచ్చితంగా యేర్పడిన చీలిక తొలగిపోవాలని నేను అభిలషిస్తున్నాను ఇందుకై యెట్టి చర్యలు తీసుకోవాలి, ఎప్పుడు తీసుకోవాలి అనే విషయాన్ని నిర్ణయించదలచినవారు ప్రభుత్వ నిర్వాహక బాధ్యత వహిస్తున్న కాశ్మీరు నాయకులే' అని ప్రధాని పండిత నెహ్రూ ఈ వేళ యిక్కడి హెచ్చరించారు

ప్రధాని మరొక వ్యక్తపరచిన సమాధానమిస్తూ షేక్ అబ్దుల్లా కాశ్మీరెమ్మనూ జనరల్ కాన్సిలు, రాజ్యాంగ పరిషత్తూ తమ నిర్ణయాల్లో చాలావరకు బాధ్యభావం ప్రదర్శించారాయి. శిబిరంలో కాశ్మీరెమ్మలో మంచి బాధ్యభావం వున్నట్లు కనిపిస్తున్నది ఆ పంథ చేసిన నిర్ణయాలు 100 కి దాదాపు 10 మంచికి మాత్రమే సమ్మతంగా వుండవని తలచవచ్చును' అని అన్నారు.

రాజ్యాంగ పరిషత్ సభకు హాజరు కానివ్వాలని మీరూ, ఐక్యరాజ్య సమితి మధ్యవర్తి షేక్ అబ్దుల్లా కెందుకూ పాలా క్రిందట లేఖ వ్రాశారా? అని అడిగగా 'షేక్ అబ్దుల్లానుంచి నాకు ఉత్తరమేమీ రాలేదు. కాని శిబిరదక్షిణాదిలో పర్యటిస్తూవుండగా పరిషత్తు సమావేశానికి హాజరు కానివ్వాలని కోరుతూ ఒక తంతివార్త అతనివద్ద నుంచి వచ్చింది. కాని శిబిరాన్ని కాశ్మీరు రాజ్యాంగ పరిషత్తు అధ్యక్షుడి పంపారు' అని మంత్రిగారు సమాధానం చెప్పారు.

భారతదేశంలో చేరిక ఖచితమని బక్షి

శ్రీనగర్, నవంబరు 15: 'కాశ్మీరు భారతదేశంలో చేరింది. తుదిర్ణయానికి తిరుగులేదు' అని కాశ్మీరు ముఖ్యమంత్రి బక్షిగులామ్ మహమ్మద్ ఈ వేళ యిక్కడ ప్రకటించారు

శిబిరంలో కాన్ఫరెన్సు ప్రచారకుల సమ్మేళనంలో ప్రసంగిస్తూ బక్షిగులామ్ ఇలా అన్నారు కాగా ఆలోచించిన మీదట కాశ్మీరు భారతదేశంలో చేరింది. సర్వమతి సమాజభావనను జయప్రదం చేయడానికి భారత ప్రజలతో కలిసి కృషి చేయ కాశ్మీరు ప్రజలు కంకణం కట్టుకొనివున్నారు భారతదేశంతో కలిసివున్నప్పుడే కాశ్మీరు అభ్యుదయ రాజకీయ ఆశలు ఫలప్రదమవుతాయి భారతదేశంలో చేరడంవల్ల కాశ్మీరుకు రాజకీయంగాను, ఆర్థికంగాను అనేకలాభాలు చేకూరినవి. ఇండియా - కాశ్మీరు మైత్రిభావనను పెంపొందింపజేయ ప్రతి కాశ్మీరీ కర్తవ్యం కట్టుబడి వున్నారు.

కాశ్మీరు ప్రజలలో అధికసంఖ్యాకులు ముస్లిములే కారణమున కాశ్మీరు పాకిస్థానులో చేరాలని పాకిస్థాన్ నాయకులు కోరుతున్నారు. కాని మత్రప్రకారం కాశ్మీర్ ముస్లిములలో పనిచేయడు కర్మిక పాకిస్థానులో 2½ కోట్లు ముస్లిములున్నారు. మత విదేశాలనూచి భారతదేశంలో 6 కోట్లు మంది ముస్లిములు వున్నారు. మొదటి సంఘంతో పాటు అభివృద్ధి కాకపోవడానికి వారికి సమానహక్కులు లభించకపోవడం కూడా ఒక మహాపాయకుణ్ణికోల్పోయినట్లు పేర్కొన్నారు.

అయ్య, ఇయ్య, అయ్య

ఆంధ్రరాష్ట్ర శాశ్వత రాజధానికి కర్నూలు ఎంతమాత్రం తగదని గట్టిగా విశ్వసించిన వారిలో తాళ్ళపల్లి పట్టాభిరామారావుగారు పూర్వవృత్తాంతాన్ని వివరించారు

ఎప్పటికైనా హైదరాబాదు రాజధానిగా విశాలాంధ్ర ఏర్పడుతుంది గనుక ఆంధ్రరాష్ట్రానికి శాశ్వత రాజధాని అవసరంలేదని వీరిప్పుడు గట్టిగా విశ్వసిస్తూ వుండవచ్చు!

మనరాష్ట్రం తాత్కాలికం, మన రాజధాని తాత్కాలికం కనుక తిరిగి కాలాన్ని బట్టి గట్టివిశ్వాసాన్ని కల్గించుకోవడంలో తప్పేమీ లేదు!

ఇందువల్ల మనంకొత్తగా సాధించేది ఏమీ వుండకపోయినా, కోల్పోయేది కూడా ఏమీ వుండదు

* * *

అల్లూరి సత్యనారాయణ రాజుగారు రాజ్య పరిషత్ కు పోటీ చేసి గెలిచి ఎన్నిక కావడంలో రాజధాని కర్నూలులో ఖాయమైందన్నారు ఉపముఖ్యమంత్రి సంజీవరెడ్డిగారు

తాజాగారి రాజ్యసభ సభ్యత్వం అయినమూలపాటేపల్లి కర్నూలులో రాజధాని శాశ్వతంగా వుంటుంది!

ఇప్పటికైనా 'సర్కారు' కారు రాయలసీమకు అన్యాయం చేస్తున్నారనే విసాదాలు రాజాగారి జయ జయధ్వానాల్లో మునిగిపోతేనా?

అయినా రాజాగారు గెల్చింది ఉపఎన్నికలలోనేగా దానికింత ప్రాధాన్యం ఎందుకివ్వాలి?

ఈ కాలంలో ప్రగోళకంటే ఉపఎన్నికలే బలంగా వుంటున్నవి! ఎన్నికలకంటే ఉపఎన్నికలే ముఖ్యంగా వుంటున్నవి

మొదట ఎన్నికైన ఆంధ్ర మంత్రి వరిలోవున్న అయిదు సీటులో నూ ముగ్గురు ఉపఎన్నికల్లో విజయం పొందినవారే

ఆ ఖరు ఉపఎన్నికలలో పెద్దిన శ్రీ సంజీవరెడ్డిగారు ఉపముఖ్యమంత్రి కూడా అయినారు.

కర్నూలులో శాశ్వతం కావాలంటున్నది తాత్కాలిక రాజధాని కాబట్టి అని ఉపఎన్నికల వ్యాజాన్ని నిర్ధారణ కావాలి.

శాశ్వతరాజధాని సమస్య ఎలాగూ అటు ఎన్నికల్లో పరిష్కారం అవనే అవుతుంది!

మరుక కర్నూలు శాశ్వత తాత్కాలిక రాజధాని మాత్రమే గుంటూరు విజయవాడ ప్రాంతం తాత్కాలిక శాశ్వత రాజధాని! ఎందుకంటే శాశ్వత రాజధాని హైదరాబాదు గదా అవుతుంది!

రాజధాని సమస్యను పరిష్కరించిన రాజాగారి ఎన్నిక, రాజప్రముఖ్ సమస్యమాత్రం పరిష్కరించదదా? భాగ్యనగరం మనకు రాజధానికాదా? కాకుంటే అప్పుడే చూద్దాం!

సంధ్యాలకేంద్రంలో సమాజ వికాస కార్యక్రమం సమీక్ష

కర్నూలు, నవంబరు 15: సంధ్యాల కేంద్రంలో అమలు జరుగుతున్న సమాజ వికాస కార్యక్రమాల సమీక్షించి గ్రామస్థులు స్వచ్ఛందంగా కాయకష్టం చేసుకుంటల్ల ఇంతవరకు 72,280 రూపాయల ఆదాయం వచ్చిందని సమాజ వికాస కార్యక్రమ కాళోద్యోగి ఎస్ ఎస్ వ

శ్రీ హైద్రాబాద్ సంస్థానాన్ని విభజించి సత్వరమే 'విశాలాంధ్ర' ఏర్పాటు చేయాలి

భారతప్రభుత్వానికి స్థాయిసంఘసభ విజ్ఞప్తి: నివేదిక రచనకు ప్రత్యేక ఉపసంఘం

మద్రాసులోని ఆంధ్రప్రభుత్వ కార్యాలయాలను హైద్రాబాద్‌కు మార్చాలని తీర్మానం

హైదరాబాదు, నవంబరు 15: మద్రాసులోని ఆంధ్ర ప్రభుత్వ కార్యాలయాలు హైదరాబాదుకు తరలించాలని ఆంధ్రప్రభుత్వాన్ని కోరుతూ విశాలాంధ్రమహాసభ స్థాయి సంఘ సమావేశంలో తీర్మానించారు. ఈ తీర్మానాన్ని శ్రీ కె. నీలియ్య గుప్తగారు ప్రతిపాదించారు. నిన్న, ఇవ్వాళ ఈ సమావేశం జరిగింది. నేటిరాత్రితో సమావేశం ముగిసింది. అధ్యక్షులు శ్రీ కాళేశ్వరరావుగారు ప్రసంగిస్తూ హైదరాబాదు - సికింద్రాబాదులు రాజధానిగా విశాలాంధ్ర యేర్పడటానికి ఆంధ్రులు అందరు ఐక్యతతో కృషి చేయటానికి బద్ధకంకణులై వుండాలని విజ్ఞప్తి చేశారు.

తెలుగుమాట్లాడే ప్రజల సర్వతోముఖాభివృద్ధికోసం ఉన్నతాధికార సంఘానికి పచ్చజెండా ఊపడంద్వారా సత్వరం విశాలాంధ్ర నిర్మాణానికి తెలంగాణా వారు తీవ్రకృషి చేసి ప్రముఖపాత్ర వహించగలరని తా మాశిస్తున్నామని కూడా అన్నారు.

ఉన్నతాధికార సంఘానికి విశాలాంధ్ర నిర్మాణంగురించి నివేదించుట కుగాను శ్రీ కె. శేశ్వరరావుగారు అధ్యక్షులుగా 25 మంది సభ్యులతో సభవారు ఒక సంఘం నియమించారు. శ్రీ పి. పుల్లారెడ్డిగారి వందనసమర్పణతో సభ ముగిసింది.

ఇతరతీర్మానాలు

సభలో యింకా యీ దిగువ తీర్మానాలు చేశారు:

సమాజ సంపదలగురించి చర్చించటానికి ఒక ఉపసంఘాన్ని నియమించాలని శ్రీ వి. వి. రాజుగారు ప్రతిపాదించిన తీర్మానం ఆమోదించబడింది.

విశాలాంధ్రలో యితర భాషలు మాట్లాడే అల్పసంఖ్యాకులు భయపడనవసరంలేదని వారికి విద్యాపౌకర్యాలు మున్నగునవి కల్పించబడగలవని హామీ నిచ్చారు. విశాలాంధ్రలో రాగల ఆదాయం ప్రస్తుతమున్న వెనుకబడ్డ ప్రాంతాల వృద్ధి చెందిన ప్రాంతాల స్థాయి నిలకడుకు సేకరించు వాటికోసం వినియోగించాలనీ, విద్యా పౌకర్యాల విషయంలోగాని వుద్యోగాలలోగాని ఆ ప్రాంతాలవారికి తగు ఆదరణ చూపించబడాలనీ కేంద్రప్రభుత్వం మేయరు శ్రీ గురుమూర్తిగారు ప్రతిపాదించిన తీర్మానం ఆమోదించారు. కాంగ్రెసు, ప్రజా పోరాటసమితి తదితర ప్రజాప్రాతినిధ్య సంస్థలు, విద్యార్థి సంస్థలతో కూడిన మహాసభ సహకారిస్తుందనీ, కమ్యూనిస్టులను మరి తిత్వాదులనూ చేరనివ్వనందుకూడా తీర్మానించారు.

మహాసభ ఒక రాజకీయ సమస్యగా వుండదనీ, హైదరాబాదు సంస్థానపరిపాలన, ఎన్నికలలో ఎవరినీ వ్యతిరేకించడంగానీ, బలపరచడంగానీ చేయలేదని తీర్మానించారు.

ఉన్నతాధికార సంఘానికి కావలసిన సమాచార సేకరణ (విశాలాంధ్రలోని వివిధ ప్రాంతాలమంచి విశాలాంధ్ర నిర్మాణానికి ప్రజలను సుముఖులుగా చేయడం మహాసభ తక్షణ కార్యక్రమంగా నిర్మించుకోవాలని తీర్మానాలను ప్రచురించాలని కూడా నియమించారు.

అవసరమైతే మద్రాసు, మైసూరు, ఒరిస్సా రాష్ట్రాలలోని తెలుగు ప్రాంతాలతో విశాలాంధ్ర యేర్పడాలని కోరారు. విద్య, వుద్యోగాది విషయాలలో ఒరిస్సా ప్రభుత్వం ఆంధ్రులకు న్యాయం చేకూర్చడం లేదని విమర్శించారు. విశాలాంధ్ర నిర్మాణానికి ఆంధ్రరాష్ట్ర నిర్మాణం తొలిదశగా మహాసభ అభిప్రాయపడుతూ, హైదరాబాదు సంస్థానం విచ్ఛిన్నంచేసి హైదరాబాదు, సికింద్రాబాదులు రాజధానిగా విశాలాంధ్ర యేర్పరచాలని కోరారు. భారత ప్రభుత్వాన్ని అభ్యర్థించారు.

కాశీపేట జంక్షనను జాతీయ, చిత్రదుర్గ, ధర్మవరంలతో రైలుమార్గం ద్వారా కలపాలని కోరుతూ మరో తీర్మానం చేశారు.

అమరజీవి శ్రీ పొట్టి శ్రీరాములుగారికి జోహారు

సభాప్రారంభంలో ఆత్మబలిదానం గావించిన అమరజీవి శ్రీ పొట్టి శ్రీరాములుగారికి, జోహారు అర్పించారు. శ్రీయుతులు జమలాపురం కేశవరావు, యస్ ప్రకాశరెడ్డి, న్యాయపతి నారాయణమూర్తి, తూడుపాటి రామచంద్రరావుగార్ల మృతికి సంతాపం ప్రకటించారు.

ప్రధాని శ్రీ నెహ్రూ 65 వ జన్మదినోత్సవ సందర్భంలో తమ హృదయపూర్వక అభినందనలు తెలుపుతూ వారు చిరకాలం జీవించాలని ప్రార్థించారు. ఆంధ్రరాష్ట్ర నిర్మాణంపట్ల తమ సంతోషం ప్రకటిస్తూ ప్రధానిని అభినందించారు. సుస్థిర ప్రభుత్వం యేర్పరచినందుకు శ్రీ ప్రకాశం, పంతులగారలను అభినందించారు.

సరిహద్దు సంఘం

బళ్లారి పట్టణం హోస్ రూపవసతి, బళ్లారి జిల్లాల సమస్య నిర్ణయించేందుకుగాను పర్వతమే పరిహద్దు సంఘం నియమించాలని కేంద్ర ప్రభుత్వానికి విజ్ఞప్తి చేశారు.

సభ్యుల ప్రసంగం

రాష్ట్రీయస్థానాన్ని సమీక్షిస్తూ తెలుగుమాట్లాడే ప్రజలందరూ ఒకే పరిపాలన క్రింద రావాలని కోరుతున్నారు. దీనిని ప్రతిఘటించేవారు కొన్ని రాజకీయ అధ్యంతరాలు చూపించవచ్చు. కాని దేశ శ్రేయస్సు పురోభివృద్ధి అందులోని వివిధభాగాల అభివృద్ధి మీద ఆధారపడివున్నది. ఆంధ్రదేశం వెనుకబడి వుంటే దేశంపై దాని ఫలితం కనపించగలదు. విశాలాంధ్ర కావాలంటే విభేదాలు విస్మరించి, స్వార్థాలు కట్టిపెట్టాలి. విశాలాంధ్ర నిర్మించాలంటే అవతలివారి వుద్దేశ్యం కూడ తెలుసుకోవాలి.

సాంబమూర్తిగారి ప్రసంగం

శ్రీ బులుసు సాంబమూర్తిగారు మాట్లాడుతూ ఎ. పి. సి. సి. తీర్మానాలలో ఎ. పి. సి. తీర్మానాలు రాష్ట్రాలమధ్య భేదాలు పోవాలనీ, రాష్ట్రాల భాషా ప్రాతిపదికపై పునర్నిర్మాణం కావాలని అన్నారు. అటువంటి వాటి సంఖ్య 15 కు మించదన్నారు. ఇంకా యిలా అన్నారు.

"విశాలాంధ్ర నిర్మాణ బాధ్యత తెలంగాణా వారిపై ఎక్కువగా వున్నది. ప్రభుత్వం నియమించ నున్న ఉన్నతాధికార సంఘం జనవరిలో పని ప్రారంభిస్తుంది. హైదరాబాదు రాజధానిగా విశాలాంధ్ర నిర్మాణానికి అనుకూలమని ప్రజలు కోరాలని వారికి తెలియజేయాలి. విద్యార్థులు, యువకులు, తమ బాయకుల అధ్వర్యం ప్రతిబోట శాంతియుత ప్రదర్శనాలు జరపాలి. "హైదరాబాదు రాజధానిగా విశాలాంధ్ర" అన్న నినాదం ధ్వనించాలి. ఆ నినాదం పెహ్రూకు వినిపించేలా ప్రతిధ్వనించాలి. హిందువులు ముస్లిములు వ్యవసాయ కార్యాలయాలు హైదరాబాదుకు తరలించాలి."

స్పీకరు ప్రసంగిస్తూ విశాలాంధ్ర ప్రజలమన్నంత తేలికది గాదనీ, పూర్తి కబుర్లు చెప్పితే యేర్పడేది గాదనీ, ఖచ్చితమైన, విస్తృతమైన చర్చద్వారా మాత్రమే సమస్యనీ అన్నారు.

మహాసభ ఆశయం, స్థాయి సంఘ తీర్మానం

శ్రీ కాళేశ్వరరావుగారి అధ్యక్షతన జరిగిన విశాలాంధ్ర మహాసభ స్థాయి సంఘ సమావేశంలో మహాసభ ఆశయం యిలా తీర్మానించారు

"విశాలాంధ్రలోని ప్రజల సాంఘిక, సైద్ధాంతిక, ఆర్థిక ఐకమత్యంతోసంస్కృతి చేయడం, భారతి యూనియన్‌లో అంతర్భాగంగా హైదరాబాదు-సికింద్రాబాదు రాజధానిగా విశాలాంధ్ర నిర్మాణం త్వరగా జరిపించడానికి చట్టబద్ధమైన, శాంతియుత మార్గాలద్వారా కృషి చేయడం ద్వారా విశాలాంధ్రను ఒకే పరిపాలన కింద తెచ్చి నిజమైన ప్రజాస్వామ్యం యేర్పరచి, రాష్ట్రంలోని సమాజసంపదల పూర్తిగా వృద్ధి చేయడం మహాసభ ఆశయమై యున్నది" తీర్మానాన్ని మాజీ మద్రాసు మంత్రి శ్రీ వేమూల వీరయ్యగారు ప్రతిపాదించగా శ్రీ ముల్కా గోవిందరెడ్డి (చిత్రదుర్గ) గారు బలపరిచారు.

నాలు ఉపసంఘాలు

హైదరాబాదు, నవం 16: ఉన్నతాధికార విచారణ సంఘంవారికి సమర్పించుటకు తగిన భోగట్టాలు సేకరించుటకై విశాలాంధ్ర మహాసభ స్థాయి సంఘంవారు నాలుగు ఉప సంఘాలను నియమించారు. ఆ సంఘాల వివరాలివి -

ఒరిస్సాలోని ఆంధ్ర ప్రాంతాలకు: డాక్టరు గిడుగు సీతాపతి, సర్దార్ శ్రీ పాద వెంకటేశ్వర్లు (బరంపురం), తిప్పు వెంకటేశ్వర్లు (పర్లాకిమిడి), రాదికొండ జగన్నాథరావు (జయపురం) అంకబాల వెంకటేశం (జయపురం) డాక్టరు కామేశ్వరరావు (జయపురం) గారు.

మైసూరులోని ఆంధ్ర ప్రాంతాలకు - ముల్కా గోవిందరెడ్డి (చిత్రదురగ) వి. వి. నారాయణరెడ్డి, యం. అంజనేయరెడ్డి, కంగన్న, తూముకుంట నాథ (బళ్ళారి) గార్లు.

మద్రాసు రాష్ట్రంలోని ఆంధ్ర ప్రాంతాలకు - ఇ. వేణుగోపాలరెడ్డి (చెంగల్పూరు) గారు

బస్తరులోని ఆంధ్ర ప్రాంతాలకు రామానాథార్, యం. రావు, విశ్వేశ్వరరావు, టి. పి. నరసింహారావుగార్లున్నూ ఇంకా మరి కొందరున్నూ ఉన్నారు.

ఉన్నతాధికార విచారణ సంఘానికి విజ్ఞప్తి సమర్పించుకొనే సంఘంలో సభ్యులుగా ఈ దిగువ 25 మంది నియమితులైనారు:—శ్రీ యం. తులసీ శ్రీపాద వెంకటేశ్వర్లు, డాక్టరు గిడుగు సీతాపతి, యం. గంగప్ప, ఇ. వేణుగోపాలరెడ్డి, ముల్కా గోవిందరెడ్డి, వి. వి. నారాయణరెడ్డి, మునిరెడ్డి, యం. రామకోటీశ్వరరావు, మీర్ అహ్మదాలీఖాన్, రాజారాం (యం యల్ ఏ), అనంతిరెడ్డి (యం యల్ ఏ), భోజరాజు, కోదాటి నారాయణరావు, వి. వి. రాజు, వి. వి. సుబ్బారాయుడు, తూపరెడ్డి, బులుసు సాంబమూర్తి, కె. రఘురామయ్య, కట్టూరి చంద్రమౌళి, ఆర్. వి. రామకృష్ణరాజు, వి. గోపాలరెడ్డి, రామానుజాచారి, సుమిత్రాబాయిగార్లు కాళేశ్వరరావుగారు ఈ సంఘానికి అధ్యక్షులు

ఒరిస్సాలోని ఆంధ్రప్రాంతాలు మద్రాసు ప్రభుత్వంవారి కోరికకు వ్యతిరేకంగా అన్యాయంగా అందులో చేర్చబడినవనీ, ఒరిస్సాలో 26 లక్షలమంది ఆంధ్రులున్నారనీ, మైసూరులో 20 లక్షలమంది ఉన్నారనీ, మధ్య ప్రదేశ్‌లో 10 లక్షలమందీ, పరిశిష్ట మద్రాసులో 10 లక్షలమందీ ఉన్నారనీ స్థాయి సంఘం వారు ఒరిస్సా ఆంధ్రప్రాంతాలు తిరిగి ఆంధ్రులే చేరాలనుగా చేసిన నిర్ణయంలో పేర్కొన్నారు. ఈ తీర్మానాన్ని సీతాపతిగారు ప్రతిపాదించారు శ్రీపాద వెంకటేశ్వర్లుగారు బలపరిచారు తీర్మానంపై చర్చలనుముగినూ కాశేశ్వరరావుగారిలా చెప్పారు: "కె. సి. రెడ్డిగారితో సహా కోలాటమున్ను, పి. రాజగోపాలాచారి గారితో సహా హోమాయిదున్ను ఆంధ్రులే! రాయలి (హర్షవర్ధనుల) కెంగల్పట్ జిల్లా పాన్నేరి, తిరుపతూరు తాలూకాలలో తెలుగుమాట్లాడే గ్రామాలు 800 ఉన్నాయి. మైసూరులోనూ అటువంటి తెలుగుగ్రామాలు 100 వున్నాయి." తీర్మానంపై ఇంకా పలువురు (శ్రీ వి. వి. రాజు, సికింద్రాబాదు మేయరు గురుమూర్తి, ప్రదేశ్ కాంగ్రెసు కార్యదర్శి పి. వి. నరసింహారావు, పొట్టి శ్రీరాములుగారి మేనలుడు యస్ యస్ ఆర్ సుప్తా, కల్నల్ శాస్త్రి (ప్రభృతులు) ప్రసంగించారు (స్వ వి)

మహాసభ తీర్మానంపై ఒక సభ్యుని ఎమర్శి

పి. టి. ఐ వార్తా సంస్థ యిలా తెలుపుతున్నది.

కమ్యూనిస్టులతోను, మతతత్వవాదులతోను మహాసభ సహకరించదనీ తీర్మానంపై మహాసభ స్థాయి సంఘంవారు చర్చిస్తుండగా, ఒక సభ్యుడు (నల్లగొండ) ఆ భాగాన్ని వ్యతిరేకించాడు కమ్యూనిస్టులతోడా మామూలు లేనీ ప్రజా సహకారంకూడ వారికి కొంత కలదనీ, మహాసభనుంచి వారిని ఎందుకు దూరంగా వుంచాలో తమకు తెలియడం లేదనీ అయన అన్నారు. విదమున అతడి మూల సూత్రాలనుగురించి వుంటాలిగాని, పార్టీభేదాల సమస్యలు వుండకూడదనీ రాజకీయ ఆశయాలకు తావివ్వకవున్న అధికార సంఘం వద్ద యీ విషయంలో విస్తృత సంఘటన ప్రదర్శించవలసి కోరుతూ సవరణ ప్రతిపాదించాలని కోరారు కాని అన్యతులు కానివి త్రోసిపుచ్చారు పైగా బలపరచనూ లేదు అసలు తీర్మానం ఆమోదించబడింది.

కొరియా రాజకీయసభలో భారత దేశ ప్రాతినిధ్యంపట్ల అమెరికా సుముఖత: సింగ్మన్ రీ ప్రతిఘటన

వాషింగ్టన్, నవంబరు 15: పాన్ మున్‌జాన్‌లో కమ్యూనిస్టులకు, సమితి ప్రతినిధులకు మధ్య ఎటెండాసుగురించి ఒప్పందం కుదుర్చుకోవలసి వుంటే, ఇక్కడ అమెరికాలో అధికార వర్గాలవారు కొరియా రాజకీయసభలో ఇండియాకు ప్రాతినిధ్యం ఇవ్వడాన్ని గూర్చి అనుకూలమైన అభిప్రాయానికి వస్తున్నట్లు ఆ అభిప్రాయాన్ని వారి కొరియా అధ్యక్షుడు డా॥ రీ తీవ్రంగా ప్రతిఘటిస్తున్నట్లు తెలుస్తున్నదని పి. టి. ఐ విలేకరి డి. పి. వాగ్లే వ్రాస్తున్నాడు

కొరియా రాజకీయసభలో కట్టుబడేశాల పరిపర్తనసంఘం ప్రతినిధిగా గానీ, లేక పరిశీలక స్థాయిలోగాని ఇండియా పాల్గొనడానికి అమెరికా అంగీకరించే స్థితిలోవుంది కాని సింగ్మన్ రీ ఈఅంశాన్ని తీవ్రంగా ప్రతిఘటిస్తున్నాడు అప్రతిఘటనను ఇంకా అమెరికా అధిగమించలేకుండా వుంది

ఇండియా విషయం ఇట్లావుంటే, రష్యాకు ఇందులో ప్రాతినిధ్యం కల్పించడం విషయమైనూడా కొన్ని కష్టాలు తలెత్తుతున్నవి పైకా అభిప్రాయం ప్రకారం రష్యా ఈసభలో తటస్థదేశంగా పాల్గొనాలని, అయితే అమెరికా అటిఅభిప్రాయాన్ని కొనివి పట్టించుకుని స్థితిలోకి ఇంకా రాలేదు.

రష్యావిషయమై వెలువడుతున్న ఈ అభిప్రాయ భేదాలవల్ల రాజకీయ పరిణామం ముద్రాసు రాష్ట్రంలోని ఆంధ్ర ప్రాంతాలకు - ఇ. వేణుగోపాలరెడ్డి (చెంగల్పూరు) గారు

ఆ తేది దృష్ట్యా తినిపోగచ్చునని అమెరికాలో ప్రసక్తులయిన రాజకీయ పరిశీలకులు భావిస్తున్నారు

కొరియా ఐక్యతనుగురించి అమెరికాకు రి హామీలు

జోసెఫ్ కొరియాలో ఉత్తర దక్షిణ కొరియాల ఐక్యతను పాధించే విషయమై సింగ్మన్ రీ అమెరికాకు కొన్ని హామీలు ఇచ్చినట్లు, కొరియా ఏకీకరణకు అయిన కార్యాచరణకు దిగముందు తాను అమెరికాతో సంప్రతించినగాని ఏమీ చేయనని మాటఇచ్చినట్లు తెలుస్తున్నది అమెరికా ఉపాధ్యక్షుడు నిక్సన్, దక్షిణ కొరియా అధ్యక్షుడు సింగ్మన్ రీల మధ్య జరిగిన సమావేశంలో చదలమనురీంచి వ్యాఖ్యానాలయాపంలో ఇటి వార్తలు బయటకు వస్తున్నాయి. నిక్సన్, రీతో ఈ అన్ని విషయాలనుగురించి గట్టిగా మాట్లాడివున్నట్లుగూడ తెలుస్తున్నది

కొరియా రాజకీయసభ నెహ్రూ వైఖరి

జోసెఫ్ కొరియా రాజకీయసభను గురించి ప్రధాని నెహ్రూ తన అభిప్రాయాలను నిన్న పత్రికా విలేఖరులతో వ్యక్తంచేశారు తమకు ఇతిబలంకంటే తక్కువ అవకాశాలుంటాయనే తక్కువ భావంవుండడం ప్రజాస్వామిక వాతావరణం కాదు అన్నిపక్షాల సమ్మతికి దోహదమిచ్చేవాతావరణము కాదు అల్పసంఖ్యాకులకు రక్షణ ఇస్తామని చెప్పారు కాని అది ఎక్కువవారు తక్కువవారికి చెప్పేదూ దిరి రక్షణ కనుక అది అట్టి రక్షణపొందే వారికి మాత్రమే ఉపయోగపడుతుంది అల్పసంఖ్యాకులు తమకు ప్రాణం లేదని నిస్పృహ, నిరాశలలో పొందకతప్పదు

పాకిస్థాను కన్నా హిందూస్థానే కనక, నిరంతర సామ్యానికి, అసౌఖ్యానికి మాత్రమే దారితీసే తీవ్రమైన పరిణామానికి చింతిస్తున్నాను.

దీనివల్ల భారతదేశంలో ఎట్టి అభిప్రాయాలు కలుగుతాయన్నదే కాదు ముఖ్యత 1950 లో చేసిన, లియాకత్ అలీఖాన్ చేసుకొన్న ఒప్పందంపై, ఉభయులను కలిసి చేసిన ప్రకటనలో ఈ విషయమై ప్రస్తావన వుంది జూపకొన్ని బట్టి చెప్పుకొన్నామ అప్పుడు లియాకత్ అలీఖాన్ పాకిస్థాన్ రాజ్యాంగంలో, ప్రజల విషయంలో విభేదం ఏమీ వుండదనీ, వుండరాదనీ అన్నారు. కాని రాజ్యాంగంలో అది వచ్చింది, అయితే నేను ఇప్పుడీ విషయమై ప్రశ్నించ బోవడంలేదు అది కొద్ది తరహాలోయుక్త వాదం అవుతుంది కాని మతితిత్వభేది ముఖలు దీనిని పాపకార్యంగా చేసుకొని తిప్పడం విధాలనూ, వాదాలనూ ప్రచారం చేసి, దుర్భావంకలిగించడానికి ప్రయత్నిస్తారు.

ఇటీవల కొన్ని పంజాబు జిల్లాలు వరదలు ఉధియ దశలలోని పంజాబు రక్షణ పోలీసులు సమస్తిగా క్రీడల పేడుకలు జరపాలు. వారిలో గల పరిస్థితి చూస్తే వారు పరమ పందం కలిగింది వారు ఉధియులూ కూడా ఇంకా పనుకటి యూనిఫారాలే ఉపయోగిస్తున్నందున ఎవరు ఏ ప్రాంతం వారో కూడా తెలియదు ఇట్లాంటి సభ్యత పూర్వస్థాయి ప్రజల్లో మాత్రమే గలదని ఇన్నాళ్ళూ అనుకొన్నాము కాని పోలీసుల్లోకూడా కనిపించడం చాలా విశేషం అటువంటి పందరృంలో ఇట్లా ఉధియ ప్రజల మధ్య విభేదం పుట్టించి చిక్కులు కలిగించడం దురదృష్టం అని నెహ్రూ అన్నారు.

ఖైదీలనుంచి ఏజంట్లను దూరం చెయ్యాలి

కొరియాలో అప్పగింతలకు లొంగని యుద్ధ ఖైదీల వ్యవహారాన్ని గూర్చి మాట్లాడుతూ, అదంతా చాలా గందరగోళంగా వున్నదని, 8 వందల్ని రాలుగా ఈ ఖైదీలకు ఏజంట్లను పెట్టి దుర్దింది చాలక, ఇంకా ఆ ఏజంట్ల ద్వారా వారి స్వాతంత్ర్యాన్ని వాటిని అరికట్టడం జరుగుతున్నదని, కాబట్టి ముందు ఆ ఏజంట్లను ఖైదీల నుంచి దూరం చేస్తేగాని అచ్చట వ్యవహారం కుదటపడదని నెహ్రూ విశదం చేశారు.

కొరియా రాజకీయసభ జరక్కపోతే, 120 కోట్లజనాభా యుద్ధ ఖైదీలను వదిలివేయవచ్చును అన్న అమెరికాలాయబారి అభిప్రాయాన్ని గూర్చి మాట ఏమి చెబుతారని ఒక విలేకరి అడిగా, ఆ అభిప్రాయంతో తాను ఏకీభవించడంలేదని నెహ్రూ స్పష్టంచేశారు అది అమెరికా అభిప్రాయం కావచ్చుగాని, అందరి అభిప్రాయం మాత్రం కాదు అన్నారు

వింటన్ ప్రశంస

కొరియాలో వున్న భారత సైన్యాలు చేస్తున్న కృషిని బ్రిటిష్ కామన్‌వెల్త్ కార్యదర్శి లార్డ్ వింటన్ పేడు అభినందించారు కొరియాలో ఇండియా నిర్వహిస్తున్న బాధ్యతలను ప్రపంచంలో హర్షిస్తున్నది ఆ బాధ్యతలను సమర్థతతో నిర్వహిస్తున్నందుకు ఇండియా పట్ల లోకం అంతా కృతజ్ఞత చూపుతున్నది అని ఆయన అన్నారు

మద్రాసు హైకోర్టుకు కొత్త జడ్జీలు

ఉమామహేశ్వరం, రాజగోపాల అయ్యంగార్ల నియామకం

న్యూఢిల్లీ, నవంబరు 15: కొండగుంట ఉమామహేశ్వరం, నరసింహరాజగోపాల అయ్యంగార్లను మద్రాసు హైకోర్టు జడ్జీలుగా నియమించారు

ఉమామహేశ్వరంగారు ఈ 25 నుంచీ జడ్జీలో దా పొందుతారు రెండవవారు పదవి స్వీకరించిన నాటి నుంచీ పొందుతారు.

అత్తిపండ్లబుట్ట అపహరణ

మదరాసు, నవంబరు 16: కానిక్కి పంపించడానికి సెంట్రల్ స్టేషనులో ఉన్న అత్తిపండ్ల పార్సెల్‌ను కొకపక్షి వాస్తవ్యుడు ముబ్బుడు (25) అనేవాడు పట్టుకుపోయి బొంబాయి ఎక్స్‌ప్రెస్‌లో పెట్టిపారుతున్నాడని పోలీసులు అతన్ని పట్టుకొని నిన్న న్యాయస్థానంలో తీసుకున్నారు.

ముగ్గురి అరెస్టు

మదరాసు, నవంబరు 16: గోపాల్ (30) అనేవాడిని మార్ ఖాన్ పేట లో కత్తితో పొడిచారనే ఆరోపణపై రాజాన, చెల్లగట్టి, బాలా అను ముగ్గుర్ని పోలీసులు పట్టుకున్నారు.

కృష్ణానది నీటిమట్టం

విజయవాడ, నవంబరు 16 ప్రస్తుతం కృష్ణానది ఆనకట్టకు 67 అడుగులకు నీరు ప్రవహిస్తున్నది.

పౌరప్రతిపత్తిలో తర, తమ విభేదాలు ప్రజాస్వామ్య సూత్రాలకు పూర్తిగా విరుద్ధం

—పాక్ రాజ్యాంగంపై నెహ్రూ విమర్శ

న్యూఢిల్లీ, నవంబరు 15 పాకిస్థాన్ రాజ్యాంగపరిషత్తు ఇటీవల చేసిన నిర్ణయాలలో భావించబడిన మాదిరి రాజ్యం ప్రజాతంత్ర సూత్రాలకు పూర్తిగా విరుద్ధమనీ, అట్టిరాజ్యంలో పౌరులు కొందరు ఎక్కువ, కొందరుతక్కువ అనే భేదం వుంటుందనీ ప్రధానమంత్రి నెహ్రూ ఇవాళ అన్నారు

ఈవిధమైన రాజ్యాన్ని ఆధునిక దృక్పథంనుంచి అర్థంచేసుకోవడం కష్టం ఎందుచేతనంటే అది ఒక మధ్యయుగాలకు చెందిన మన స్తిత్వపు భావన ఈవిషయంలో నా అదుర్దా ఏమిటంటే ఆదేశంలోని అల్పసంఖ్యాకులపై దీని ప్రభావం ఏ విధంగా వుంటుందా అనీ, దానిమీద భారతదేశంలో ఏవిధమైన అభిప్రాయాలు కలుగుతాయా అనేవి రెండు రకాల పౌరులు ఏర్పడ తారనేది మాత్రం సుస్పష్టం రెండుతరహాల పౌరత్వం ఒకదానికి మరొకదానికంటే ఎక్కువహక్కులు వుంటాయి అల్పసంఖ్యాకులలో, తమకు ఇతిబలంకంటే తక్కువ అవకాశాలుంటాయనే తక్కువ భావంవుండడం ప్రజాస్వామిక వాతావరణం కాదు అన్ని పక్షాల సమ్మతికి దోహదమిచ్చేవాతావరణము కాదు అల్పసంఖ్యాకులకు రక్షణ ఇస్తామని చెప్పారు కాని అది ఎక్కువవారు తక్కువవారికి చెప్పే మాదిరి రక్షణ. కనుక అది అట్టి రక్షణపొందే వారికి మాత్రమే ఉపయోగపడుతుంది అల్పసంఖ్యాకులు తమకు ఇతిబలం లేదని నిస్పృహ, నిరాశలలో పొందకతప్పదు

పాకిస్థాను కన్నా హిందూస్థానే మరుస్థితి కనక, నిరంతర సామ్యానికి, అసౌఖ్యానికి మాత్రమే దారితీసే తీవ్రమైన పరిణామానికి చింతిస్తున్నాను.

శ్రీ లచ్చన్న ఉద్ఘాటన

(1-వ పేజీ తరువాయి)

కలసినది ఆంధ్రరాష్ట్ర రాజధానిగాని, విశాలాంధ్ర రాజధానిగాదు రాజధాని అంటే సమస్త సమస్యాపరిష్కారానికి పార్టీ విభేదాలు విస్మరించి కృషి చెయ్యాలి అన్ని పాక్షికాలు గల విజయవాడ-గుంటూరును రాజధానిగా నిర్మించడం అన్ని విధాలా మంచిది ఈ విషయంలో కమ్యూనిస్టు కాంగ్రెసు సభ్యులతోపాటు, కొందరు కాంగ్రెసు శాసనసభ్యులు గూడ సుముఖంగా వున్నారు రాజధాని విషయం గురించి చర్చించడానికి శాసనసభా సమావేశంలో ఒకరోజు కేటాయించితే బాగుంటుంది ఈ విషయంలో అన్ని పార్టీల శాసనసభ్యులకు ఓటింగుస్వేచ్ఛ వుండాలి" అని పార్టీమెంటు సభ్యులు శ్రీ కొత్త రఘురామయ్యగారు తమ్మగల్లు విద్యార్థి కాంగ్రెసు యాజమాన్యాన మొన్న జరుగుతున్న బహిరంగ సభలో ఉపన్యసిస్తూ చెప్పారు.

పశ్చిమ కృష్ణాజిల్లా కాంగ్రెసు అధ్యక్షులు శ్రీ కొకాని వెంకటరత్నంగారు సభకు అధ్యక్షత వహించారు

శ్రీ కొకాని వెంకటరత్నం, కొత్త రఘురామయ్యగారలకు విద్యార్థి కాంగ్రెసు తరపున శ్రీ వి. సాంబ్ రాధాకృష్ణమూర్తి, పంచాయితీబోర్డురరపున అధ్యక్షులు శ్రీధరరావు చేని ఇనపయ్య, యువజన కాంగ్రెసు తరపున కొత్తపల్లి కోటేశ్వరరావుగారలు స్వాగత పత్రాలను సమర్పించారు

శ్రీ కొకాని వెంకటరత్నంగారు ప్రసంగిస్తూ కమ్యూనిస్టులు తమ రాజకీయ ప్రయోజనాలకు వినియోగించుకుంటున్న విద్యార్థి ఫెడరేషనులో చేరకుండి, వ్యవస్థిత మార్గాల పడికి విద్యార్థి కాంగ్రెసులో విద్యార్థులు చేరి దానిని బలపర్చమని విజ్ఞప్తి చేశారు

ఆంధ్రరాష్ట్ర విద్యార్థి కాంగ్రెసు కార్యదర్శి శ్రీ గద్దె రాజారావుగారు ప్రసంగిస్తూ విద్యార్థులంతా విరివిగా విద్యార్థి కాంగ్రెసులో చేరాలని విజ్ఞప్తి చేశారు

తదనంతరం విజయవాడ విచ్చయ్యగారు ప్రసంగిస్తూ స్వాతంత్ర్య సముపార్జనానంతరం విద్యార్థులు రాజకీయాలలో మార్పు వచ్చిందనీ, జాతీయ సమస్యల వ్యయాపాన్ని తెలుసుకొని, వాటి పరిష్కారానికి అవసరమైన జ్ఞానాన్ని ప్రతి విద్యార్థి సమకూర్చుకోవాలనీ చెప్పారు విద్యార్థి లోకంలో కమ్యూనిస్టులు రాజకీయాలు ప్రచారంగా ప్రబోధించే విద్యార్థులను బాధ్యతా రహితంగా ప్రవర్తించేటట్లు చేస్తున్నారని, ప్రజాస్వామ్య పక్షాలన్నీ విద్యార్థులలో ఈ బాధ్యతా రహిత ప్రవర్తనను అరికట్టాలని అన్నారు భారత పౌరుడుగా తన భవిష్యత్తును తీర్చి దిద్దుకొనడానికి విద్యార్థి దశే ఒక వేదికగా వినియోగించుకొని విద్యార్థి ఉద్యమం దినదినాభివృద్ధి చెందగలదని ఆశిస్తున్నానన్నారు.

పశ్చిమ కృష్ణాజిల్లా కాంగ్రెసు కార్యదర్శి శ్రీ రేపాల బుచ్చిరామయ్య శ్రేష్ఠి తదితర ప్రముఖులు ఈ సభకు హాజరయ్యారు.

శ్రీ సంజీవరెడ్డి హెచ్చరిక

(1-వ పేజీ తరువాయి)

సూర్తి పూర్తిమైన స్వేచ్ఛ ఇచ్చామనీ అంటేగాని ఓటింగులో స్వేచ్ఛ అనేది ఇవ్వబడాలను ప్రతి విషయంలోను భిన్నాభిప్రాయము కలిగి ఉండటం సహజం ప్రతి విషయంమీద స్వేచ్ఛగా ఓటుచెయ్యనియ్యకుండే పార్టీ అనేది ఎందుకనీ? రద్దుచేసుకోవచ్చు. ఆ ప్రకారమైతే ఏపార్టీ ప్రతిపక్షాలదీ? ఓటింగ్ స్వేచ్ఛ అడగడం సమంజసం గాదులదు ఆ కాంగ్రెసు సభ్యులు పార్టీలో ఈ సమస్యను తెచ్చి, మొగతా కార్యక్రమ పద్ధతి చెప్పి, చివరికి మెజారిటీ పక్షం ఎల్లా నిర్ణయిస్తే ఆ ప్రకారం వ్యవహరించాలి"

"రాజధాని సమస్య కాంగ్రెసు పక్షానికి ప్రధాన మైనది కాత్కాలిక రాజధానిని కర్నూలులో నే ఉంచడానికి ఆంధ్ర మంత్రివర్గం తీర్మానించింది"

ప్ర:- విజయవాడ గుంటూరు ప్రాంతానికి రాజధాని మారాలని కృషిలోక్ పార్టీలో పనిచేస్తుంది మంత్రి లచ్చన్నగారు చెప్పినదానిపై ఏమి చెబుతారు?

స: ఆయన అల్లాంటి ప్రకటన ఎల్లా చేశాడాలని నేను గతజీవిత పడిపోయాను"

ప్ర లచ్చన్నగారిని మంత్రివర్గంలోకి తీసుకు వెళ్ళముందు ఆయన కర్నూలును బలపరచాలని ఏమన్నా మరుతు పెట్టారా?

స: ఈ సంగతిని మీరు ముఖ్యమంత్రిని అడగాలి లచ్చన్నగారిని మంత్రివర్గంలోకి తీసుకొనడ మైనదంటే మిగతా వారితోపాటు ఆయన కలసిపెలసి పని చేయాడానికి అర్హం ఎవరికి గాని స్వంత అభిప్రాయాలు ఉండవచ్చు. మంత్రివర్గ నిర్ణయాలను మంత్రిగా ఆయన నిర్వహించే అధికారం ఆయనకు లేదు

ప్ర: కర్నూలుసమస్యగూర్చి మంత్రివర్గం స్పష్టంగా ఇదమిద్దమని ఏమన్నా తీర్మానం చేసివున్నారా?

